మీ గళం..మా కళం...

# నమస్తే హైదరాబాద్

NAMASTHE HYDERABAD | తెలుగు దిన పత్రిక | RNI No: APTEL/2012/45237

| రంగారెడ్డి | శనివారం | 11-10-2025 | సంపుటి : 14 | సంచిక :125 | పేజీలు :8 | వెల : 3 రూ |
|---|---|---|---|---|---|---|
| RangaReddy | Saturday | 11-10-2025 | Volume :14 | Issue:125 | Pages:8 | Cost : 3 |



**విలేకరులు కావలెను**

నిత్యనూతనంగా వెలువడుతూ
విశేష ప్రజాధరణ పొందుతున్న
నమస్తే హైదరాబాద్
తెలుగు దిన పత్రికకు
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని
జిల్లా, మండల కేంద్రాలలో
విలేకరులు కావలెను.

సీనియర్‌లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం
Ph: 9912580066


## సీఎం కీలక నిర్ణయం..

## రూ. 60 కోట్లు విడుదల



హైదరాబాద్, అక్టోబర్ 10 (నమస్తే హైదరాబాద్) ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే రెసిడెన్షియల్ స్కూళ్లు, కాలేజీల్లో తరచూ ఏదో ఒక సమస్య ఉత్పన్నమవుతుంది. ఈ నేపథ్యంలో వాటికి చెక్ పెట్టేందుకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం కీలక నిర్ణయం తీసుకున్నారు. అందులో భాగంగా ప్రభుత్వ వెల్ఫేర్ సొసైటీ స్థాయి హాస్టల్స్‌లోని సమస్యలను పరిష్కరించేందుకుగాను రూ. 60 కోట్ల ఎమర్జెన్సీ ఫండ్స్‌ను ఆయన విడుదల చేశారు. ఒక్కో ఎస్సీ, బీసీ సొసైటీకి రూ. 20 కోట్లు.. అలాగే ఎస్టీ, మైనార్టీ సొసైటీలకు రూ. 10 కోట్ల చొప్పున ఆయన ఫండ్స్ రిలీజ్ చేశారు. ఈ ఎమర్జెన్సీ ఫండ్స్ వినియోగించే అధికారాన్ని సొసైటీ సెక్రటరీకి దాఖలు పడేలా జారీ చేసిన ఆదేశాల్లో స్పష్టం చేశారు.హాస్టల్స్‌లోని సమస్యల సత్వర పరిష్కారం కోసం ఈ తరహా ప్రత్యేక ఫండ్స్‌ను సీఎం రేవంత్ రెడ్డి విడుదల చేశారు. అయితే రాష్ట్ర వ్యాప్తంగా వివిధ గురుకులాలు, హాస్టళ్లలో తరచూ సమస్యలు వెలుగులోకి వస్తున్నాయి. అవి మీడియా, సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. దీంతో ప్రతిపక్షాలు స్పందించి.. నిధుల లేమి వల్లే ఈ తరహా ఘటనలు చోటు చేసుకుంటున్నాయంటూ ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తున్నాయి. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి ఈ నిర్ణయం తీసుకున్నారు. అంటే ఫిజికల్ ఇన్‌ఫ్రాస్టేక్చర్, ఫుడ్, హెల్త్, టీచింగ్ తదితర సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం వైపు నుంచి నిధులు కోసం ఎదురు చూడకుండా ఉండేందుకు సీఎం రేవంత్ రెడ్డి ఈ వినూత్న ఆలోచన చేసినట్లు తెలుస్తుంది.



# హైదరాబాద్ అభివృద్ధికి ఏటా 10 వేల కోట్లు

హైదరాబాద్, అక్టోబర్ 10 (నమస్తే హైదరాబాద్) నగర సమగ్రాభివృద్ధికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. రియల్ ఎస్టేట్ వేగంగా దూసుకెళ్తుందని పేర్కొన్నారు. నరెడ్కో 15వ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాయదుర్గంలో ఎకరం రూ.177 కోట్లు పలికిందని గుర్తు చేశారు. మధ్య, దిగువ మధ్య తరగతి వర్గాలను బిల్డర్లు దృష్టిలో పెట్టుకోవాలని భట్టి సూచించారు. భవిష్యత్తులో నగరంలో అన్ని ఎలక్ట్రిక్ బస్సులే ఉంటాయని చెప్పారు. ప్రతి సంవత్సరం నగర అభివృద్ధికి ప్రణాళిక వ్యయంలో భాగంగా బడ్జెట్లో రూ.10 వేల కోట్లు కేటాయిస్తున్నామని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

**ఫలితాలు కనిపిస్తున్నాయి..**

హైదరాబాద్‌లో రెండు సంవత్సరాల్లో రూ.20 వేల కోట్లు కేటాయించి చేపట్టిన పనుల ఫలితాలు ఇప్పుడే కనిపిస్తున్నాయని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఈ పనులు నగర రూపురేఖలను మార్చబోతున్నాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇటీవల 39 %వ్యూ% ట్రీట్‌మెంట్ ప్లాంట్ల పనులకు ఆమోదం తెలిపినట్లు చెప్పారు. తాగునీటి అవసరాల కోసం సుమారు రూ.11,927 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు వివరించారు. రూ.13,704 కోట్ల వ్యయంతో మరికొన్ని తాగునీటి, సీవరేజ్ ప్లాంట్ పనులు ప్రతిపాదనలో ఉన్నాయని స్పష్టం చేశారు. మొత్తంగా సీవరేజ్, తాగునీటి సరఫరా కోసం రూ.25,631 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

**ప్యారడైజ్ జంక్షన్ నుంచి ఎలివేటెడ్ కారిడార్..**

ప్యారడైజ్ జంక్షన్ నుంచి నేషనల్ హైవేను కలుపుతూ ఎలివేటెడ్ కారిడార్ నిర్మించేందుకు రూ.1,487 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు భట్టి చెప్పుకొచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా ఢిల్లీలో మకాం వేసి కేంద్ర డిఫెన్స్ మంత్రిని ఒప్పించారని గుర్తు చేశారు. శామీర్‌పేటలో రూ.3,619 కోట్లతో రోడ్డు వెడల్పు పనులు చేపడుతున్నామని తెలిపారు. దేశంలోని ఇతర ఏ నగరాల్లో లేనివిధంగా 24 గంటలు నాణ్యమైన విద్యుత్తు, మంచినీటి సరఫరా హైదరాబాద్ నగరంలో సరఫరా జరుగుతుందని భట్టి తెలిపారు.

**ఒక్కో పాఠశాలను రూ.25 కోట్లు..**


ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్‌తో ఉచితంగా విద్యను అందించేందుకు ఒక్కో పాఠశాలను రూ.25 కోట్లతో

2లో

## రాచకొండ సీపీ హెచ్చరిక

హైదరాబాద్, అక్టోబర్ 10: రాచకొండ కమిషనరేట్ పరిధిలో భారీగా డ్రగ్స్ పట్టుబడింది. కోటి రూపాయల విలువ చేసే డ్రగ్స్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. డ్రగ్స్ గుట్టు రట్టుపై రాచకొండ సీపీ సుధీర్ బాబు మీడియాతో మాట్లాడుతూ.. డ్రగ్స్ అమ్ముతున్న లోకేష్ బరేత్‌ను (26) అరెస్ట్ చేశామని.. అతడు రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన వాడని తెలిపారు. ఈ కేసులో రెండో నిందితుడు జగదీష్ గుజ్జర్ అని.. అతడు కూడా రాజస్థానికి చెందిన వాడని.. ప్రస్తుతం పరారీలో ఉన్నట్లు చెప్పారు. లోకేష్ బరేత్ 10వ తరగతి వరకు చదివి, టెక్స్టైల్ షాప్‌లో సేల్స్ బాయ్‌గా తరువాత డొమినోస్ పిజ్జాలో డెలివరీ బాయ్‌గా పనిచేశాడని తెలిపారు.తరువాత హౌస్ కీపింగ్‌లో హోటల్ మేనేజ్‌మెంట్ కోర్సు చేశాడన్నారు. ఉదయ్‌పూర్‌లోని గోల్డెన్ పామ్స్ హోటల్‌లో మేనేజర్‌గా పనిచేశాడని.. మేనేజ్‌మెంట్ మార్పుల కారణంగా లోకేష్ బరేత్ ఉద్యోగం కోల్పోయినట్లు వెల్లడించారు. ఉద్యోగం లేకపోవడంతో జగదీష్ గుజ్జర్‌ను కలిశాడని.. అప్పటికే జగదీష్ గుజ్జర్ డ్రగ్స్ సరఫరా చేసేవాడన్నారు. జగదీష్ గుజ్జర్‌తో కలిసి అక్రమంగా

2లో



### హిందూ దేవాలయాలని రేవంత్ ప్రభుత్వం కూల్చేస్తోంది..

## రాంచందర్ రావు షాకింగ్ కామెంట్స్



హైదరాబాద్, అక్టోబర్ 10 (నమస్తే హైదరాబాద్) బీసీ రిజర్వేషన్ల పేరుతో కాంగ్రెస్ పార్టీ బీసీలను మోసం చేస్తోందని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికలు ఎప్పుడొచ్చినా తెలంగాణ రాష్ట్రంలో సిద్దంగా ఉన్నామని ధీమా వ్యక్తం చేశారు. ఇవాళ(శుక్రవారం) బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై కీలక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి రాంచందర్ రావు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్, అభయ్ పాటిల్, చంద్రశేఖర్ తివారీ, ఎంపీలు, ఎమ్మెల్సీలు, గ్రేటర్ హైదరాబాద్ జిల్లాల అధ్యక్షులు, రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా కమిటీల సభ్యులు హాజరయ్యారు. ఈ సమావేశంలో జూబ్లీహిల్స్ అభ్యర్థి ఎంపిక, ప్రచార కార్యక్రమాలు, గెలుపు వ్యూహాలపై చర్చించారు. ఈ సందర్భంగా మాట్లాడారు రాంచందర్ రావు. జూబ్లీహిల్స్‌లో తాము గెలుస్తామని పూర్తి నమ్మకం ఉందని, ప్రజలపై విశ్వాసం ఉందని ఉద్ఘాటించారు. విశ్వనగరం పేరుతో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు నగర ప్రజలను నిలువునా దోపిడీ చేస్తున్నాయని ఆక్షేపించారు. వర్షం వస్తే ప్రాణాలు పోయే పరిస్థితులు నగరంలో ఉన్నాయని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్, బీ ఆర్ఎస్ జీన్స్ ఒక్కటేనని ఎద్దేవా చేశారు. ఎర్రగడ్డలో కాలనీల మధ్య ముస్లింలకు శ్మశాన వాటికలు ఎలా కేటాయిస్తున్నారు..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. హిందూ దేవాలయాలని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కూల్చేస్తోందని ఆరోపించారు. నగరంలో హిందువులకు రక్షణ లేకుండా పోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. రేపటి నుంచి బీజేపీ శ్రేణులు ప్రతి ఒక్కరూ జూబ్లీహిల్స్‌లో గ్రౌండ్ లేవల్లోకి వెళ్లాలని దిశానిర్దేశం చేశారు. గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మార్గనిర్దేశం చేశారు. బీసీలను బీఆర్ఎస్, కాంగ్రెస్ మోసం చేశాయని ధ్వజమెత్తారు. బీజేపీ వల్లే బీసీలకు న్యాయం జరుగుతోందని ప్రజలు కూడా ఈ నిర్ణయానికి వచ్చారని చెప్పుకొచ్చారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో తాము గెలుస్తామనే పూర్తి నమ్మకం ఉందని ఉద్ఘాటించారు రాంచందర్ రావు.భాగ్యనగరాన్ని వరల్డ్‌కే తలమానికంగా మారుస్తామని బీఆర్ఎస్ గతంలో చెప్పిందని.. కానీ అందుకు అనుగుణంగా ఎలాంటి ముందడుగు ఎందుకు పడలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ కూడా అధికారంలోకి రావడానికి ఎన్నో హామీలు ఇచ్చిందని గుర్తుచేశారు. కానీ మ్యాన్ హోల్స్‌లో పడి, అగ్నిప్రమాదాలు జరిగి పలువురు మరణిస్తూనే ఉన్నారని వాపోయారు. ఓట్ల కోసం ఈ రెండు పార్టీలు ఓటు బ్యాంకు రాజకీయాలకు దిగాయని ఆక్షేపించారు. ఎర్రగడ్డలో ప్రజలు, కాలనీల మధ్య ముస్లింలకు శ్మశాన వాటికకు భూమి కేటాయిస్తున్నారని మండిపడ్డారు. ఒకవైపు జూబ్లీహిల్స్ పరిధిలో గుళ్లు కూలగొడుతున్నారని ఆరోపించారు. మూడురోజుల్లో అభ్యర్థిని ఫైనల్ చేస్తామని స్పష్టం చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో సీటు గెలిచి ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి కానుకగా బీజేపీ శ్రేణులు ఇవ్వాలని సూచించారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో బీజేపీని గెలిపించి రాజకీయ మార్పు చూడాలని కోరారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ లోపాయికారి ఒప్పందాన్ని ప్రజలు తిప్పికొట్టాలని రాంచందర్ రావు సూచించారు.

## జాగృతిలో చేరడమంటే..

## బతుకమ్మ ఆడినట్లు ఉంటుంది



హైదరాబాద్, అక్టోబర్ 10 (నమస్తే హైదరాబాద్) జాగృతిలో చేరడమంటే బతుకమ్మ ఆడినట్లు ఉంటుందని.. అదే విధంగా పిడికిలెత్తి పోరాటం చేయాల్సి ఉంటుందని ఆ సంస్థ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. శుక్రవారం నాడు హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని కార్యాలయంలో పలువురు తెలంగాణ జాగృతిలో చేరారు. ఈ సందర్భంగా వారికి కండువా కప్పి తమ సంస్థలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఆడబిడ్డలకు నెలకు రూ.2,500 ఇస్తామని మోసం చేసిందని.. అందుకోసం కొట్లాడాలంటూ సంస్థలోని సభ్యులకు ఆమె పిలుపునిచ్చారు. ప్రసవం కోసం ఆస్పత్రులకు వెళ్లిన మహిళలకు గతంలో కేసీఆర్ కిట్ వచ్చేదని గుర్తు చేశారు.కానీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక అదీ ఆగిపోయిందంటూ రేవంత్ సర్కార్‌పై మండిపడ్డారు కవిత. ఆడబిడ్డలకు కిట్ల సాధన కోసం ప్రభుత్వంపై కొట్లాడాలని సూచించారు. పేదింటి బిడ్డ పెళ్లికి ఇస్తానన్న తులం బంగారం కోసం కొట్లాడుదామన్నారు. ఏడాదికి 2 లక్షల ఉద్యోగాలంటూ గద్దెనెక్కి కనీసం ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేని పరిస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని మండిపడ్డారు. ముఖ్యంగా బీసీ బిల్లు తెస్తామని.. తీసుకురాలేనందుకు జాగృతి ఆధ్వర్యంలో కొట్లాడదామని పేర్కొన్నారు. జాగృతి అంటేనే పోరాటాల జెండా..

2లో

## హైకోర్టు స్టేపై ఆర్.కృష్ణయ్య మండిపాటు..



హైదరాబాద్, అక్టోబర్ 10 (నమస్తే హైదరాబాద్) బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు ఇచ్చిన స్టే జీర్ణించుకోలేకపోతున్నామని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య అన్నారు. తెలంగాణలో బీసీ రిజర్వేషన్ల జీవోను, స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ అమలును నిలిపివేస్తూ గురువారం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయడంపై ఆయన మీడియాతో మాట్లాడారు. దేశ చరిత్రలో నోటిఫికేషన్ విడుదల అయిన తర్వాత ఎప్పుడూ స్టే ఇవ్వలేదు అని చెప్పారు. నోటిఫికేషన్ ఇచ్చిన తర్వాత స్టే ఎట్టి పరిస్థితుల్లో ఇవ్వవద్దని సుప్రీంకోర్టు తీర్పు ఉందని గుర్తు చేశారు. సుప్రీంకోర్టుకు విరుద్ధంగా హైకోర్టు స్టే ఇవ్వడం బీసీ ప్రజల నోరు కొట్టడమేనని.. నోటికాడ అన్నం ముద్ద లాక్కోవడమేనని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీలంటే ఇంత చిన్నచూపు, నిర్లక్ష్యమా? అని ప్రశ్నించారు. ప్రభుత్వం తన వంతు ప్రయత్నం చేసుకుంటూ వస్తుందని చెప్పారు. దీని వెనుక ఏదో కథ నడిచినట్లు అనుమానాలు ఉన్నాయన్నారు.

# హైదరాబాద్ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది..

25 ఎకరాల విస్తీర్ణంలో ప్రభుత్వం నిర్మిస్తోందని భట్టి విక్రమార్క తెలిపారు. ఇందుకుగాను రూ.11,500 కోట్ల బడ్జెట్ కేటాయించి పాఠశాలల నిర్మాణానికి టెండర్లు పిలిచినట్లు చెప్పారు. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో ఆసుపత్రులను అభివృద్ధి చేస్తున్నట్లు పేర్కొన్నారు. విల్లాలు, హై రైజ్ బిల్డింగులకే బిల్డర్లు పరిమితం కావొద్దని సూచించారు. మధ్యతరగతి దిగువ మధ్యతరగతి వర్గాలను దృష్టిలో పెట్టుకొని నిర్మాణాలు చేయాలని పేర్కొన్నారు. మీ సమస్యలను పరిష్కరించేందుకు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

# జాగృతిలో చేరడమంటే..

## బతుకమ్మ ఆడినట్లు ఉంటుంది

జాగృతి అంటేనే విప్లవాల జెండా అంటూ ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అభివర్ణించారు. ప్రజా సమస్యల పరిష్కరించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటం కొనసాగిస్తామని కవిత స్పష్టం చేశారు.

# రాచకొండ సీపీ హెచ్చరిక

ఓపియం రవాణా, విక్రయ వ్యాపారం ప్రారంభించాడన్నారు.
ఎవరికి ఎప్పుడు ఇవ్వాలి అనే విషయం లోకేష్ బరేత్‌కు జగదీష్ గుజ్జర్ చెప్పేవాడని సీపీ తెలిపారు. నిందితులు రాజస్థాన్ నుంచి హైదరాబాద్‌కు ట్రైన్‌లో 7 కిలోల ఓపియం, 2 కిలోల పాపీ స్ట్రా తెచ్చారన్నారు. అక్టోబర్ 10, 2025న కీసరా పోలీసు పరిధిలో పట్టుకున్నట్లు తెలిపారు. స్వాధీనం చేసుకున్న డ్రగ్స్ విలువ 1 కోటి ఉంటుందన్నారు. ప్రస్తుతం జగదీష్ గుజ్జర్ పరారీలో ఉన్నాడని.. త్వరలోనే పట్టుకుంటామని స్పష్టం చేశారు. 10 నెలల్లో రాచకొండ కమిషనరేట్ పరిధిలో డ్రగ్స్ అమ్మేవాళ్లు.. కొనేవాళ్లు కలిపి 403 మందిని అరెస్టు చేసినట్లు వెల్లడించారు. డ్రగ్స్ కొనేవాళ్లు, సరఫరా చేసే వారిపై కఠినంగా వ్యవహరిస్తామని రాచకొండ సీపీ సుధీర్ బాబు హెచ్చరించారు.

# నేడు విద్యుత్ సరఫరా అంతరాయం

**ఘట్కేసర్ అక్టోబర్ 10(నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండల్, పోచారం మున్సిపల్ పరిధిలో శనివారం(11.10.2025) ఘట్కేసర్ ఏఈ ప్రదీప్ తెలిపిన ప్రకారం ఉదయం 10 నుంచి 11.00 వరకు విద్యుతంత్రయ ప్రాంతాలు, డాక్టర్స్ కాలనీ, స్వర్ణగిరి కాలనీ, అరుంధతి కాలనీ, చౌదరిగుడా విలేజ్. మధ్యాహ్నం 12 నుంచి 12:30 వరకు అన్నోజిగూడ, ఎస్ ఎల్ ఎన్ ఎస్ కాలనీ, ఎల్ఐజి, జైపూరి కాలనీ, సత్య నగర్ కాలనీ, సాయి నగర్ కాలనీ, ఇంద్రానగర్ ఓల్డ్ విలేజ్.
ఉదయం 10.00 నుంచి 15:00 వరకు మినీ సింగపూర్, మోడీ బిల్డర్స్, నీలిమ హాస్పిటల్, వైభవ్ కాలనీ, పోచారం అగ్రికల్చర్ ఏరియా, ఇన్ఫోసిస్ హాస్టల్, సెరెనియా హిల్స్, శివాలయం టెంపుల్ ఇన్ పోచారం విలేజ్, పోచారం విలేజ్, అన్న నగర్, డాక్టర్స్ కాలనీ, విజయ్ సాయి ఎంక్లేవ్, గెలాక్సీ టవర్, విద్యుత్ అంతరాయం కి చింతిస్తూ, ప్రజలు సహకరించగలరు.

## నిర్మల్ జిల్లా పీసీసీ అబ్జర్వర్ గా ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లకావత్ ధన్వంతి నాయక్



**దేవరుప్పుల(నమస్తే హైదరాబాద్ )**తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ ఆదేశాల మేరకు, డీసీసీ అధ్యక్షుల నియామక కసరత్తు వేగవంతమైంది. ఈ ప్రక్రియను పర్యవేక్షించడానికి వివిధ జిల్లాలకు పీసీసీ అబ్జర్వర్లను నియమించారు. ఇందులో భాగంగానే నిర్మల్ జిల్లా పీసీసీ అబ్జర్వర్ గా ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లకావత్ ధన్వంతి లక్ష్మీనారాయణ నాయక్ ను నియమించారు. ఈ నెలాఖరులోగా అన్ని జిల్లాలకు డీసీసీ అధ్యక్షుల నియామకాన్ని పూర్తి చేయాలని కాంగ్రెస్ పార్టీ లక్ష్యంగా పెట్టుకుంది.

## కోటి విలువైన డ్రగ్స్ స్వాధీనం.. ఎక్కడంటే

హైదరాబాద్, అక్టోబర్ 10: నగరంలోని రాచకొండ కమిషనరేట్ పరిధిలో భారీగా డ్రగ్స్ పట్టుబడింది. దాదాపు కోటి రూపాయలు విలువ చేసే డ్రగ్స్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మల్కాజిగిరి ఎస్ఓటీ, కీసర పోలీసులు జాయింట్ ఆపరేషన్ నిర్వహించి డ్రగ్స్ రాకెట్ గుట్టును రట్టు చేశారు. 90 లక్షల 30 వేల రూపాయలు విలువ చేసే 7 కేజీ ఓపీఎం, 2కేజీల పప్పీ స్ట్ర పౌడర్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అలాగే డ్రగ్ ఫెడ్లర్లను అరెస్ట్ చేశారు. డ్రగ్స్ రాకెట్‌పై రాచకొండ సీపీ సుధీర్ బాబు ఈరోజు (శుక్రవారం) మధ్యాహ్నం మీడియాకు వివరాలు వెలడించనున్నారు.



# సత్యనగర్ కమిటీ హాల్ పనులను పరిశీలించిన ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి





**ఉప్పల్, అక్టోబర్ 10 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ లోని న్యూ శాంతినగర్ బస్తీలో రూ.20లక్షలతో చేపడుతున్న కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను వేగంగా సాగుతున్నాయి. ఉప్పల్ కార్పొరేటర్ మందముల రజిత పరమేశ్వర్ రెడ్డి, ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పరమేశ్వర్ రెడ్డి లు శుక్రవారం పనులను కాలనీ వాసులతో కలిసి పరిశీలించారు. పనులను సకాలంలో పూర్తి చేయాలని అధికారులను సూచించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు తప్పక పాటించాలని సూచించారు. ఇంజనీరింగ్ విభాగం అధికారులు ఎప్పటికప్పుడు పనులను పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా సత్యా నగర్ కాలనీ వాసులు కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి, పరమేశ్వర్ రెడ్డిలను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏ.ఈ. రాజ్ కుమార్ ,లింగంపల్లి రామకృష్ణ, తుమ్మల దేవిరెడ్డి, సల్ల ప్రభాకర్ రెడ్డి,సత్యనగర్ కాలనీ అధ్యక్షులు కాటపల్లి విజయకుమార్,ఉపాధ్యక్షులు కుశంగళ సతీష్ కుమార్,సుదర్శన్ శివ కుమార్, పోగుల ఎల్లారెడ్డి, పోగుల సంజీవ్ రెడ్డి, రాజు, కాసోజు సత్యనారాయణ, కృష్ణ మోహన్,నర్సింహా రెడ్డి, ఓంప్రకాష్,లింగయ్య, వెంకటేష్ సెట్, జనగాం రామకృష్ణ, అలుగుల అనీల్ కుమార్,ఈగ రాజేష్ ముదిరాజ్,ఢిల్లీ చంద్రశేఖర్ రెడ్డి, జిత్తు రెడ్డి, మోహన్ నాయక్,అన్వార్ పాషా తదితరులు పాల్గొన్నారు.


# సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి ఎస్సై ఎస్కే యాకూబ్

**నాగారం, నమస్తే హైదరాబాద్:(అక్టోబర్ 10)** సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని స్థానిక ఎస్సై ఎస్ కే. యాకూబ్ అన్నారు. శుక్రవారం ఎస్పీ కె నరసింహ ఆదేశాల మేరకు నాగారం ఎస్సై యాకుబ్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని లక్ష్మాపురం గ్రామంలో సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలపైన, పోలీసు కళాభృందంతో ప్రజలకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై యాకుబ్ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ కే నరసింహ అధ్వర్యంలో ఎన్నికల నియమావళి పైన, గ్రామంలో శాంతిభద్రతలకు విఘాతం కలకకుండా ఉండాలని, గ్రామంలో ప్రజలందరూ సమాచార హక్కు చట్టం పైన అవగాహన కలిగి ఉండాలనే అంశాల పైన,రోడ్డు ప్రమాదాలు,డ్రగ్స్, గంజాయి, సైబర్ నేరాలపై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రతి స్కూల్ కాలేజీలలో చదువుకునే విద్యార్థులు ఇంటర్నెట్ ను సద్వినియోగం చేసుకోవాలని అదే సమయంలో సైబర్ మోసగాళ్ళ మోసాలకు గురి కావద్దు అని అన్నారు.బ్యాంక్ ఖాతా,ఎటిఎం కార్డ్ వివరాలు,ఓటీపీ వివరాలు ఇతరులకు తెలపవద్దు, ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావొద్దు. మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని తెలియజేశారు.సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు. అలాగే వేధింపులపై100కు సమాచారం ఇవ్వాలని తెలిపినారు.ఎవరైనా ఆకతాయిలు ఆడపిల్లలను, మహిళలను వేధింపులకు గురి చేస్తే సూర్యాపేట షీటీం ఫోన్ నెంబర్ 8712686056 కి సమాచారం ఇవ్వాలని అన్నారు. మీ యొక్క వివరాలు గొప్యంగా ఉంచబడతాయని తెలిపారు. విద్యార్థులు అందరూ క్రమశిక్షణ కలిగి, తల్లిదండ్రులను గురువులను గౌరవించి, ఉన్నత విద్యను అభ్యసించి మీ యొక్క లక్ష్యాలను చేరుకోవాలని



అన్నారు.వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్ నెంబర్లు, సోషల్ మీడియాలో బహిర్గతం చేయొద్దన్నారు. వ్యక్తిగత ఫోటోలను డీపీ లుగా పెట్టుకోవద్దని తెలిపారు.యువత చెడు వ్యసనాల బారిన పడొద్దు అన్నారు.యువత లోన్ యాప్ లకు దూరంగా ఉండాలన్నారు. అనంతరం పోలీసు కళాబృందం వారు చక్కటి సాంస్కృతిక, పాటలతో ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలొ పోలీస్ సిబ్బంది కానిస్టేబుల్ రవీందర్, కానిస్టేబుల్ నరసింహారావు, కళాబృందం ఇంచార్జి యల్లయ్య, గోపయ్య,సత్యం,గురులింగం, కృష్ణ,చారి, నాగార్జున గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# శాస్త్రీయ దృక్పథంతో సమాజ శ్రేయస్సు లక్ష్యం



**ధర్మసాగర్ / అక్టోబర్ 10 (నమస్తే హైదరాబాద్):**మానవతా విలువలకు ప్రతీకగా నిలిచిన నోబెల్ బహుమతులు%-%2025 పై విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, మానవతా చైతన్యం పెంపొందించాలనే లక్ష్యంతో ధర్మసాగర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు.
"నోబెల్ బహుమతులు%-%2025: సమాజ శ్రేయస్సుకై చేసిన మానవతా కృషి" అనే అంశంపై జరిగిన చర్చల్లో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు మానవతా విలువల ప్రాధాన్యాన్ని నొక్కిచెప్పారు.
ఈ సందర్భంగా ప్రధాన వక్తగా మాట్లాడిన జన విజ్ఞాన వేదిక రాష్ట్ర పర్యావరణ విభాగ కన్వీనర్ ధర్మ ప్రకాష్ మాట్లాడుతూ, 2025 నోబెల్ బహుమతులు అందుకున్న శాస్త్రజ్ఞులు, రచయితలు, సామాజిక కార్యకర్తల కృషి ప్రపంచ శాంతి, ఆరోగ్యం, సుస్థిర అభివృద్ధి దిశగా కొత్త దారులు చూపిందని పేర్కొన్నారు. సమాజ అభివృద్ధిలో విద్యా%-%శాస్త్రాల పాత్ర కీలకమని ఆయన వివరించారు.
ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కవితా దేవి, సురేష్, పద్మజ, రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హైకోర్టు స్టే పై నిరసన

**నాగారం, నమస్తే హైదరాబాద్: (అక్టోబర్ 10)** స్థానిక ఎన్నికలలో బిసీ లకు 42 శాతం రిజర్వేషన్ లు నిలిపివేస్తూ హై కోర్టు స్టే ఇవ్వడం పై బిసి,ఎస్సి, ఎస్టి జెఎసి ఆద్వర్యంలో శుక్రవారం నాగారం బంగ్లా క్రాస్ రోడ్డు వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా బిసి ఎస్సి ఎస్టి జెఎసి జిల్లా కో ఆర్డినేటర్ గైగుళ్ల నిరంజన్ మాట్లాడుతూ స్థానిక ఎన్నికల్లో బిసి లకు 42 శాతం రిజర్వేషన్ లు అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఆనాటి నుండి బిసి లకు రాజకీయంగా తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటి కైన అన్ని బిసి సంఘాలు ఏకమై రిజర్వేషన్ ల సాధన కోసం సంఘటితమై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బెల్లి వీరయ్య సూర రామకృష్ణ కొడారి సతీష్ కాసం సన్నీ తోడుసు గణేష్ కాసం యాకస్వామి సాక వెంకన్న అనంతోజు సందీప్ కొడారి వెంకన్న బెల్లి విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.




## ఉప్పల్ నియోజకవర్గంలో సమస్యలను పరిష్కరించండి: జిల్లా కలెక్టర్‌ను కోరిన పరమేశ్వర్‌రెడ్డి



**ఉప్పల్, అక్టోబర్ 10 ( నమస్తే హైదరాబాద్):** నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ మందములు పరమేశ్వర్‌రెడ్డి కోరారు. శుక్రవారం పరమేశ్వర్‌రెడ్డి, కాప్రా కార్పొరేటర్ స్వర్ణరాజుతో కలిసి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరిని కలిసి వినతిపత్రం అందచేశారు.ఉప్పల్ నియోజకవర్గంలోని ఉప్పల్, కాప్రా మండలలో నెలకొన్న భూ వివాదాలకు సంబంధించిన పలు విషయాలను కలెక్టర్‌కు వివరించారు. ప్రభుత్వ భూములను కబ్జాల నుంచి కాపాడాలని కోరారు. ప్రభుత్వ కార్యాలయాలకు, విద్యా సంస్థలకు కావాల్సిన భూములను కేటాయించాలన్నారు. ఈ అంశాలపై కలెక్టర్ సానుకూలంగా స్పందించినట్టుగా చెప్పారు.

# కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ధశల వారిగా ఖచ్చితంగా అమలు చేస్తుంది

## ఫణిగిరి కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు కసిరెడ్డి రాంరెడ్డి



**నాగారం నమస్తే హైదరాబాద్: (అక్టోబర్ 10)** కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను దశలవారీగా ఖచ్చితంగా అమలు చేస్తుందని ఫణిగిరి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కసిరెడ్డి రామిరెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ఫణిగిరి గ్రామంలో యాదవ కాలనీ నుండి జనగాం – సూర్యాపేట హైవేకి వెళ్లే దారికి సీసీ రోడ్డు వేసే కార్యక్రమంలో భాగంగా కంకర పోపియడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలో భాగంగా తుంగతుర్తి శాశనసభ్యులు మందుల సామేలు ఆదేశానుసారం ఫణిగిరి గ్రామంలో యాదవ కాలనీ నుండి జనగాం సూర్యాపేట హైవేకు సీసీ రోడ్డుకి కంకర పోయడం పట్ల కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారని అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రజాపాలనలో భాగంగా రేషన్ కార్డుల పంపిణీ, సన్న బియ్యం పంపిణీ, రైతు రుణమాఫీ,ఇందిరమ్మ ఇల్లు,లాంటి ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకొచ్చి పేద ప్రజలకు అండగా నిలిచిందని అన్నారు. ఎమ్మెల్యే మందుల సామ్యూల్ ఆధ్వర్యంలో తుంగతుర్తి నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పానుగంటి నర్సింహారెడ్డి, నాతి వీరమళ్ళు, ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు అలకుంట్ల బాలకృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి నాతి వెంకన్న,ఎండోమెంట్ చైర్మన్ లక్ష్మీకాంత్,డైరెక్టర్లు సత్తయ్య, అవిలయ్య, రమేష్, భాస్కర్, ధారం రవి తదితరులు పాల్గొన్నారు.

# యువతలో పొగాకు రహిత జీవనశైలిని ప్రోత్సహించాలి

## మండల వైద్యాధికారి డాక్టర్ ఎనగందుల నాగరాజు



**నాగారం, నమస్తే హైదరాబాద్: (అక్టోబర్ 10)** యువతలో పొగాకు రహిత జీవనశైలిని ప్రోత్సహించాలని నాగారం మండల వైద్యాధికారి డాక్టర్ ఎనగందుల నాగరాజు అన్నారు. ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా "పొగాకు రహిత ఆరోగ్య యువత" కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నాగారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మండల వైద్యాధికారి డాక్టర్ ఎనగందుల నాగరాజు అధ్యక్షతన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నాగారం యందు పొగాకు రహిత యువత అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ నాగరాజు విద్యార్థులకు పొగాకు వినియోగం వల్ల కలిగే ఆరోగ్యపరమైన ముప్పులను వివరంగా తెలియజేశారు. ముఖ్యంగా సిగరెట్లు, బీడీలు, గుట్కా, జర్దా, పాన్ మసాలా, స్నఫ్, హుక్కా వంటి రూపాల్లో ఉపయోగించే పొగాకు వల్ల కలిగే హానికరమైన ఆరోగ్య సమస్యలపై అవగాహన కల్పించారు. నోటి క్యాన్సర్, ఊపిరితిత్తుల క్యాన్సర్, గొంతు క్యాన్సర్, గుండెపోటు, అధిక రక్తపోటు శ్వాస సంబంధిత వ్యాధులు అయిన ఆస్తమా, బ్రాంకైటిస్,దంత క్షయం, నికోటిన్ అనే రసాయనం వల్ల మానసిక, శారీరక ఆరోగ్యానికి హానికరమని, అలాగే పాసివ్ స్మోకింగ్ కారణంగా పక్కన ఉన్న పిల్లలు, గర్భిణీలు, ఇతరులకు కూడా తీవ్రమైన ఆరోగ్యపరమైన సమస్యలు తలెత్తుతాయని హెచ్చరించారు. శారీరక ఆరోగ్యంతోపాటు మానసిక ఆరోగ్యానికి కూడా సమాన ప్రాముఖ్యత ఇవ్వాలని అన్నారు. యువతలో పొగాకు రహిత జీవనశైలిని ప్రోత్సహించడానికి, యువత పొగాకు వాడకాన్ని పరిమితం చేయడానికి అదేవిధంగా ఆరోగ్యకరమైన వాతావరణాన్ని సృష్టించడానికి ప్రతి ఒక్కరు కృషి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ ఎం.విమలమ్మ, ఎంపిహెచ్ఎ నాగమ్మ, ప్రధానోపాధ్యాయులు జనేశ్వర్ చారి, సోమాచారి, సిద్ధి రంగాచారి, ఉపాధ్యాయులు దీప, నిర్మల, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తా: ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

## – వ్యక్తిగత ప్రమాద బీమా బాండ్ల పంపిణీ






**ఉప్పల్, అక్టోబర్ 10 ( నమస్తే హైదరాబాద్):** జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం టీఎస్ఐఐసి కాలనీలోని కాప్రా ప్రెస్ క్లబ్ కార్యాలయంలో చేపట్టిన వ్యక్తిగత ప్రమాద బీమా బాండ్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. జర్నలిస్టులు ఐక్యంగా ఉండి హక్కులను సాధించుకోవాలన్నారు. వార్త సేకరణలో పాత్రికేయులు తమ ఆరోగ్యాన్ని సైతం లెక్క చేయకుండా బాధ్యతలు నిర్వహిస్తూ సమాజానికి చేదోడు వాదోడుగా నిలుస్తున్నారన్నారు. అయితే విలువలతో పనిచేసిన జర్నలిస్టులకు ఎప్పుడు గుర్తింపు ఉంటుందని ఆయన పేర్కొన్నారు. జర్నలిస్టులు అన్యాయాన్ని ఎదిరించి పేద ప్రజలకు అండగా ఉండాలని ఆయన సూచించారు. కాప్రా ప్రెస్ క్లబ్ సభ్యులకు వ్యక్తిగత ప్రమాద బీమాను చేయించిన స్థానిక నాయకుడు, పాండాల శివకుమార్ గౌడ్ ను, అలాగే జర్నలిస్టుల సంక్షేమ నిధి కి సహకారాన్ని అందజేసిన మాజీ కార్పొరేటర్ పజ్జూరి పావని మణిపాల్ రెడ్డి, స్థానిక నాయకులు రాఘవరెడ్డి, వంజరి ప్రవీణ్ కరిపే, సంఘ సేవకులు బండే గౌడ లను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం కాప్రా ప్రెస్ క్లబ్ జర్నలిస్టులకు ఎమ్మెల్యే బండారి చేతుల మీదుగా బాండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు మోతే వెంకటరెడ్డి, మల్కయ్య, పాంజాల శ్రీనివాస్ గౌడ్ , కేసి మోహన్, సత్యనారాయణ, సహదేవ చారి, జ్యోతిర్మయ చారి, చంద్రమౌళి, కాప్రా ప్రెస్ క్లబ్ అధ్యక్ష , కార్యదర్శి ఉల్లోజు శ్రీనివాస్, వేముల శంకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్, కోశాధికారి రుద్రగోని నర్సింగ్ గౌడ్, ఉపాధ్యక్షులు ఆదిమూలం శ్రీనివాస్, నటరాజ్, అక్బర్, ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షుడు శనిగరం అశోక్, జర్నలిస్టులు సాంబశివ, బసంత్ రెడ్డి, బాలిరెడ్డి, బాల్రాజ్ గౌడ్, సీర శ్రీనివాస్, పవన్ , ప్రశాంత్, ప్రభాకర్ రెడ్డి, చుక్క రమేష్, దాచారం రమేష్, నోముల రమేష్ యాదవ్, సత్యనారాయణ, మైసయ్య , బాలకృష్ణ, దాసారం శ్రీనివాస్, పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రపంచ మానసిక ఆరోగ్య అవగాహనా దినోత్సవం







**ఉప్పల్, అక్టోబర్ 10 ( నమస్తే హైదరాబాద్):** ప్రపంచ మానసిక ఆరోగ్య అహగాహనా దినోత్సవం సందర్భంగా ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో అవగాహనా సదస్సు , రాష్ట్ర స్థాయి వ్యాసరచన పోటీ జరిగింది. ప్రిన్సిపాల్ డా.కె.విజయ్ కుమార్ సభాధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా "యు అండ్ మీ" సంస్థ తరపున ప్రముఖ సైకాలజిస్ట్ సోమ రాధిక విచ్చేశారు. విద్యార్థులు మానసిక ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని సైకాలజిస్ట్ సోమ రాధిక కోరారు. వారు మాట్లాడుతూ అందరూ కుటుంబం, ఉద్యోగం, సామాజిక బాధ్యతలు, వ్యక్తిగత జీవితం మధ్య సమతుల్యత సాధించడంలో ఒత్తిడి ఎదుర్కొంటున్నారన్నారు. సరైన నిద్ర, ఆరోగ్యకరమైన ఆహారం, వ్యాయామం, యోగా ద్వారా మానసిక ప్రశాంతత పొందవచ్చన్నారు.

కళాశాల విద్యా కమీషనర్ గారి ఆదేశాల మేరకు "మానసిక ఆరోగ్యం పై సామాజిక మాధ్యమాల ప్రభావం" అనే అంశంతో జరిగిన రాష్ట్రస్థాయి వ్యాసరచన పోటీని సాహిత్య %ఉ% సాంస్కృతిక విభాగం తరపున జల్దా విశ్వనాథ్ కుమార్ సమన్వయం చేయగా, సభ్యులు డా.ఆర్ చంద్రసాగర్, భాగ్య హెల్త్ క్లబ్ సమన్వయ కర్త, వైస్ ప్రిన్సిపాల్ డా.ఎ.రవిప్రసాద్, విద్యావిషయక సమన్వయ కర్త కె.గీత, డా.సిహెచ్ సత్యనారాయణ, డా.ఎన్ రాజశ్రీ, డా.జి.తిరుపతయ్య, డా.ఎస్ యమునారాణి, డా.వి.శ్రీనివాసరావు, డా.పి.వేంకటేశ్వర్లు నిర్వహించారు. సదస్సులో పాల్గొని ప్రసంగించారు.

# నీ చూపు సూటిగా రూపుదిద్దుకుంటున్నాయి

## ఇప్పుడు ప్రపంచం వైపు తిక్షణంగా చూసేంత సాహసం నీ సొంతం

**దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్):** అంతర్జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా జి కళావతి రాసిన కవిత్వం. తీక్షణంగా చూసేంత సాహసం

ప్రియమైన బాలికా
ఇప్పుడిప్పుడే నీవు ఎదుగుతున్నావు
ఎగుడుదిగుడులా ఈ సమాజంలో కాస్త బతుకుతున్నావు
అత్యంత విశ్వాసంగా అడుగులు వేస్తున్నావు
ఇప్పటికే నీకు ఎన్నో అనుభవాలున్నవి
ఎవరో చెప్పిన సుద్దులు విన్నావు
ఎందరో పెట్టిన హద్దులు చూసావు
నీ వాళ్ళేవిధించిన శిక్షలు భరించావు
ప్రేమలు సంధించిన బాణాలు కూడా సహించావు
నీకోసమే అంటూ అందించిన విషాన్ని జీర్ణించుకున్నావు
ప్రియతములు రుద్దిన మరకలు దుస్తులు కూడా ధరించావు.
ప్రియమైన బాలికా.
ఇప్పుడిప్పుడే నీవు నీ రెక్కల్ని సాచుతున్నావు
ఎండిపోయిన మోడుల మీదుగా
ఆశగా చూస్తున్న సమాధుల మీదుగా
స్వేచ్ఛగా ఎగురుతూ పయనిస్తున్నావు.
జెండర్ కన్నీటి అర్థాలు నీకు ఇప్పటికే అర్థమై ఉంటాయి
వండర్ కథల మర్మాలు కొన్ని తెలుసుకునే ఉంటావు
అక్కడక్కడా కొన్ని తప్పుడు మైలురాళ్లను గమనించావు కదూ
చాలా వలలు ఏవో వాగ్దానాలు చేస్తూ నిన్ను పిలుస్తున్నవి కదూ
స్తుతుల స్తోత్రాల పంజరాలను చూసి నవ్వుకుంటున్నావు కదూ
నీకు ఇప్పుడు నిర్ధారణైపోయింది కదూ
తలఊపిన చోటనే ప్రశ్నలను నాటి గమనించాలని
నిన్ను నీవే అధిగమించాలని
ప్రియమైన బాలికా.
నిన్ను సాహసంగా చూడటం ఇంకా ఆశ్చర్యమే ఈ ప్రపంచానికి
ఆ మాటకొస్తే అసూయ కూడా.
చూడు నీ మీద ఎన్ని ఊహాగానాలో ఎన్ని వ్యాఖ్యానాలో
ఎన్ని పరిశీలనలో ఎన్ని సలహాలో!
చాలా సులభంగా నీ మీదకు దూసుకొచ్చే శూలాలెన్నో
నిన్ను భయపెట్టేందుకు కొన్ని, బాధించేందుకు కొన్ని
బంధించేందుకు కొన్ని, అందంగా నియంత్రించేందుకు కొన్ని
కానీ నీవు నిశ్చయించుకున్నావు కదూ
కొలిచే వాళ్ల కొలుపులకూ కొలతలకూ అందకూడదని
హృదయాన్ని తొలిచే వాళ్ళ గేయాలకూ గాయాలకూ చిక్కి ఆగకూడదని.
ప్రియమైన బాలికా
ఈ మనుషులెంత గమ్మత్తైన వారో తెలుసా.
నీవు నిదురిస్తే మేల్కొనలేదంటారు
మేల్కొంటే కలలు కనమంటారు
కలలు కంటే వాస్తవాలు చూడటం రాదంటారు
వాస్తవంలో ఉంటే నీవు అబద్ధానివని అంటారు
నీవు నిలబడితే నడవవేమిటంటారు
నడిస్తే పరుగెత్తడం లేదేమిటంటారు
పరుగెడితే ఆగడం లేదేమిటంటారు
ఆగితే ఓడిపోయావంటారు!
బోధించి వేధించడం ఓ చిత్రమైన లాలస వాళ్ళకు
అవి ఉచిత సలహాలు మాత్రమే కావు
అలా వాళ్లను ఉసిగొలిపే తరతరాల వారసత్వ ఆధిపత్యాలు కూడా
ప్రియమైన బాలికా
నీ నడకలో అడుగడుగునా నీకెన్నో గుంతలు గంతలు, పుల్లలు ముళ్ళు ఎదురవుతాయి.
ఎగిరే ప్రతి ఎత్తులోనూ ఏ స్థాయికాస్థాయి ఆదేశాలు ఉపదేశాలు సిద్ధంగా ఉంటాయి!
మౌనంగా ఉంటావా మాట్లాడటం లేదేమిటంటారు
మాట్లాడితే పోరాడటం లేదంటారు
పోరాడితే అదలా కాదని అంటారు
పోలికలకు నిన్ను అదిమి చిదిమి
తమ అహాలను మొహాలను, ద్రోహాలను మోహాలను సంతృప్తి పరచుకుంటారు
నీకు చెప్పడం అంటే ఎంత ఇష్టమో కదా ఈ ప్రపంచానికి...
నీవేది చెప్పినా అది తమదే అయి ఉండాలని ఓ తాపత్రయం కూడా
ప్రియమైన బాలికా.
ఎన్ని యుగాలుగా దోచుకోబడిందో నీ సహజత్వం, నీ స్వరం
ఎవరు ఒప్పుకున్నా ఒప్పుకోకపోయినా
నీకు నీవుగానే నేర్చేసుకున్నావు కదూ
కలలు కనడాన్ని, నడవడాన్ని, ఎగరడాన్ని, మాట్లాడటాన్ని, పోరాడటాన్ని
బహుమతులు నీకేం అక్కరలేదు కదా.ఎందుకవి అనవసర భారం నీ గమనానికి, గమ్యానికి!
సున్నితమైన నీ హృదయాన్ని నీవు కాపాడుకోగలవు
ఎక్కడ రాయిలా మారాలో, ఎలా నీకు నీవే ఆయుధానివై నిన్ను నీవే విసురుకోవాలో,
ఎప్పుడు విరుచుకుపడాలో నీవు నిర్ణయించుకో గలవు
ఎందుకంటే పెద్ద చిన్న వివక్షలన్నింటి పట్ల నీ నయనం, నీ చూపు సూటిగా రూపుదిద్దుకుంటున్నాయి
ఇప్పుడు ఈ ప్రపంచం వైపు తీక్షణంగా చూసేంత సాహసం నీ సొంతం. జి కళావతి



# తెలంగాణలో కొత్త పోలీసింగ్ విధానంపై కీలక వ్యాఖ్యలు...

## తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి




**నమస్తే హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రంలో కొత్త పోలీసింగ్ విధానానికి రూపకల్పన చేస్తున్నామని తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి వ్యాఖ్యానించారు. తెలంగాణలో న్యూ పోలీసింగ్ విధానం తీసుకువస్తామని.. ఇదీ తన లైన్ అని పేర్కొన్నారు. ఫెయిర్, ఫర్మ్, ఫ్రెండ్లీ, ప్రొఫెషనల్ పోలీసింగ్ చేపడతామని వెల్లడించారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల ఎస్పీలు, పోలీస్ కమిషనర్లతో డీజీపీ శివధర్ రెడ్డి ప్రత్యేకంగా ఇవాళ(శుక్రవారం) సమావేశం అయ్యారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని పోలీసులందరికీ దిశా నిర్దేశం చేశారు డీజీపీ శివధర్ రెడ్డి.

నిష్పక్షపాత పోలీసింగ్ విధానాన్ని అమలు చేయాలని ఆదేశించారు. నిర్భయంగా విధులు నిర్వహించడమే పోలీసుల లక్ష్యం కావాలని సూచించారు. బెదిరింపులు, ఒత్తిళ్లు, భయాలకు తలొగ్గకుండా రూల్ ఆఫ్ లా అమలు చేయాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్లకు వచ్చే బాధితుల పట్ల అమర్యాదగా ప్రవర్తిస్తే ఊరుకోబోనని హెచ్చరించారు డీజీపీ శివధర్ రెడ్డి.

పోలీస్ స్టేషన్లలో ఆకస్మిక తనిఖీలు కొనసాగుతాయని చెప్పుకొచ్చారు. కేసు నమోదు నుంచి నేరస్థుడికి శిక్ష పడే దాకా పోలీసులు ప్రొఫెషనల్‌గా వ్యవహరించాలని ఆదేశించారు. డ్రగ్స్, గంజాయి విషయంలో కఠినంగా ఉండాలని హుకుం జారీ చేశారు. రాష్ట్రంలో ప్రతి ఏడాది 800 హత్యలు జరిగితే.. రోడ్డు ప్రమాదాల్లో 8 వేలమంది చనిపోతున్నారని డీజీపీ శివధర్ రెడ్డి పేర్కొన్నారు.

# పాత మొబైల్ ఫోన్లకు ప్లాస్టిక్ సామాన్లుకు డబ్బులు ఇస్తాం అంటూ మీ ఊరికీ వస్తున్నారా? జర జాగ్రత్త..!

**నమస్తే హైదరాబాద్ :** పాత మొబైల్ ఫోన్లకు ప్లాస్టిక్ సామాన్లుకు డబ్బులు ఇస్తామ్.. అంటూ మీ ఊరి వీధుల్లోకి ఎవరైనా వస్తే తొందరపడి మీ ఇంట్లోని పాత మొబైల్ ఫోన్లను అమ్మేయకండి. ఇలా చేయడం వల్ల పీకల్లోతు చిక్కుల్లో పడతారని అధికారులు హెచ్చరిస్తున్నారు.

సాధారణంగా ఇళ్లల్లో నిరుపయోగంగా పడిఉన్న ఫోన్లను ఇచ్చేసి డబ్బులుగానీ, ప్లాస్టిక్ సామాన్లుగానీ కొందరు తీసుకూంటూ ఉంటారు. ఈ జాబితాలో మీరూ ఉంటే వెంటనే అలర్ట్ అవ్వండి. ఎందుకంటే ఇలా తీసుకెళ్లిన పాత మొబైల్స్ నేరుగా సైబర్ నేరగాళ్ల చేతుల్లోకి వెళ్లిపోతాయ్..


సాధారణంగా ఇళ్లల్లో నిరుపయోగంగా పడిఉన్న ఫోన్లను ఇచ్చేసి డబ్బులుగానీ, ప్లాస్టిక్ సామాన్లుగానీ కొందరు తీసుకూంటూ ఉంటారు. ఈ జాబితాలో మీరూ ఉంటే వెంటనే అలర్ట్ అవ్వండి. ఎందుకంటే ఇలా తీసుకెళ్లిన పాత మొబైల్స్ నేరుగా సైబర్ నేరగాళ్ల చేతుల్లోకి వెళ్లిపోతాయ్..

ఆ నేరగాళ్లు ఈ మొబైల్ ఫోన్ల ఐఈఎంఐ నంబర్లు, మదర్ బోర్డు, సాఫ్ట్‌వేర్ సేకరించి, మరమ్మతులు చేస్తారు. ఆ తర్వాత ఆ ఫోన్ల ద్వారా సైబర్ నేరాలకు పాల్పడుతారు. ఇలా వచ్చిన డబ్బులో నుంచి ఈ మొబైల్ ఫోన్లను సేకరించి తెచ్చిన వారికి కమీషన్ ఇచ్చి దందా సాగిస్తున్నారు.

ఆ నేరగాళ్లు ఈ మొబైల్ ఫోన్ల ఐఈఎంఐ నంబర్లు, మదర్ బోర్డు, సాఫ్ట్‌వేర్ సేకరించి, మరమ్మతులు చేస్తారు. ఆ తర్వాత ఆ ఫోన్ల ద్వారా సైబర్ నేరాలకు పాల్పడుతారు. ఇలా వచ్చిన డబ్బులో నుంచి ఈ మొబైల్ ఫోన్లను సేకరించి తెచ్చిన వారికి కమీషన్ ఇచ్చి దందా సాగిస్తున్నారు.

ఇలా దేశ వ్యాప్తంగా పలు చోట్ల ఈ దందా సాగుతుంది. తాజాగా తెలంగాణలోని భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పెద్దనల్లబెల్లి గ్రామ సెంటర్ వద్ద దుమ్ముగూడెం పోలీసులు అక్టోబర్ 8వ తేదీన సాయంత్రం వాహనాలను తనిఖీ చేస్తుండగా నలుగురు వ్యక్తులు నాలుగు బైక్‌లపై వచ్చారు. పోలీసులను చూసీచూడగానే తత్తరపాటుతో వెంటనే వెనుదిరిగి వేగంగా పారిపోయేందుకు యత్నించారు. వారిని పోలీసులు వెంబడించగా బీహార్ రాష్ట్రానికి చెందిన అక్తర్ ఆలీఖాన్ అనే వ్యక్తి దొరికాడు.

ఇలా దేశ వ్యాప్తంగా పలు చోట్ల ఈ దందా సాగుతుంది. తాజాగా తెలంగాణలోని భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పెద్దనల్లబెల్లి గ్రామ సెంటర్ వద్ద దుమ్ముగూడెం పోలీసులు అక్టోబర్ 8వ తేదీన సాయంత్రం వాహనాలను తనిఖీ చేస్తుండగా నలుగురు వ్యక్తులు



నాలుగు బైక్‌లపై వచ్చారు. పోలీసులను చూసీచూడగానే తత్తరపాటుతో వెంటనే వెనుదిరిగి వేగంగా పారిపోయేందుకు యత్నించారు. వారిని పోలీసులు వెంబడించగా బీహార్ రాష్ట్రానికి చెందిన అక్తర్ ఆలీఖాన్ అనే వ్యక్తి దొరికాడు.ఇతడు పాత మొబైల్ ఫోన్లకు ప్లాస్టిక్ సామాన్లు ఇస్తామంటూ ఊరూరా తిరుగుతుంటాడని, పాతవి, పాడైన మొబైల్స్ తీసుకుని ప్లాస్టిక్ సామాన్లు ఇస్తుంటాడని తెలపాడు. ఈ మొబైల్స్‌ను బీహార్‌కు తీసుకెళ్లి.. అక్కడ తన్వీర్, హలీమ్ అనే ఇద్దరు సైబర్ నేరగాళ్లకు ఇస్తున్నట్లు తెలిపాడు. పట్టుబడిన ఆలీఖాన్ నుంచి 150 పాత మొబైల్ ఫోన్లు, ప్లాస్టిక్ సామాన్లు, ఒక బైక్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

ఇతడు పాత మొబైల్ ఫోన్లకు ప్లాస్టిక్ సామాన్లు ఇస్తామంటూ ఊరూరా తిరుగుతుంటాడని, పాతవి, పాడైన మొబైల్స్ తీసుకుని ప్లాస్టిక్ సామాన్లు ఇస్తుంటాడని తెలపాడు. ఈ మొబైల్స్‌ను బీహార్‌కు తీసుకెళ్లి.. అక్కడ తన్వీర్, హలీమ్ అనే ఇద్దరు సైబర్ నేరగాళ్లకు ఇస్తున్నట్లు తెలిపాడు. పట్టుబడిన ఆలీఖాన్ నుంచి 150 పాత మొబైల్ ఫోన్లు, ప్లాస్టిక్ సామాన్లు, ఒక బైక్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

# మండవ అంతయ్యకి ఘన నివాళులర్పించిన కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి






**నమస్తే హైదరాబాద్ :**సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గ నడిగూడెం మండలం బృందావన పురం గ్రామ మాజీ సర్పంచ్ మరియు లిఫ్ట్ చైర్మన్ మండవ అంతయ్య కి ఘన నివాళులర్పించిన కోదాడ నియోజకవర్గ శాసనసభ్యులు నలమాద ఉత్తమ్ పద్మావతి రెడ్డి. వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ మండవ అంతయ్య మరణం వారి కుటుంబానికి మరియు కాంగ్రెస్ పార్టీ కూడా తీరని లోటు అని వారి చిత్రపటానికి పూల మాలలు వేసి, అంతయ్య ఆత్మకు శాంతి కలగాలని వారి కుటుంబానికి, బంధుమిత్రులకు ప్రగాఢమైన సానుభూతిని తెలియజేస్తున్నామన్నారు. మరియు కుటుంబ సభ్యుల్ని పరామర్శించి ఓదార్చడం జరిగింది. ఈ కార్యక్రమంలో కోదాడ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ వేపూరి సుధీర్ తిరుపతమ్మ, మాజీ జెడ్పిటిసి బాణాల నాగరాజు, మరియు స్థానిక కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ఆ ఐదు పనులే!

ఒంగోలు, అక్టోబరు 10 జిల్లాకు ప్రాణాధారమైన వెలిగొండ ప్రాజె క్టును పూర్తి చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోంది. అందుకు సంబం ధించి దాదాపు రెండు మాసాలుగా వివిధ స్థాయిల్లోని అధికారులు కసరత్తు చేసి ఐదు పనులు కీలకమైనవిగా గుర్తించారు. వాటి పూర్తికి ప్రణాళికాబద్ధ చర్యలపై దృష్టిసారిం చారు. అందులో రెండో టన్నెల్ లైనింగ్ పనులతోపాటు మరో మూడు వివిధ దశల్లో ఉన్నాయి. ఫీడర్ కాలువ ఆధునికీకరణ టెండర్ల దశలో ఉంది. కాగా నల్లమల అట వీ ప్రాంత సమీపంలోని గొట్టిపడియ, సుంకే శుల, కాకర్ల వద్ద కొండల మధ్య గ్యాప్‌లలో డ్యాంల నిర్మాణం ద్వారా నల్లమల రిజర్వా యర్ ఏర్పడుతుంది. సుమారు 53.39 టీఎంసీల సామర్థ్యం ఉండే ఈ రిజర్వాయ ర్‌కు శ్రీశైలం ఎగువ ప్రాంతంలోని కొల్లం వాగు ప్రాంతం నుంచి కృష్ణానది నీటిని 18.80 కి.మీ రెండు టన్నెళ్ల ద్వారా దోర్నాల మండలం కొత్తూరు దగ్గరకు తెస్తారు. అక్కడి నుంచి 21.80 కి.మీ ఫీడర్ కాలువ ద్వారా రిజర్వాయర్‌కు మళ్లిస్తారు. తూర్పు ప్రధాన కాలువ, గొట్టిపడియ కాలువ, తీగలేరు కాలువల ద్వారా 4.34 లక్షల ఎకరాలకు సాగునీరు, 15లక్షల మందికి తాగునీరు ఇస్తారు. తొలిదశలో 1.19 లక్షల ఎకరాలకు సాగునీరు, 8 లక్షల మందికి తాగునీరు ఇవ్వాలన్నది లక్ష్యం. తొలిదశ పూర్తిచేసి నీరు ఇవ్వాలంటే డ్యామ్‌లు నిర్మించి రిజర్వాయర్ ఏర్పాటు, ఫీడర్ కాలువ, టన్నెల్ పనులు పూర్తి చేయాలి. రిజర్వాయర్ నుంచి మూడు కాలువలకు నీరు తీసుకునే పాయింట్ వద్ద గేట్లు, ఇతర ఏర్పాట్లు పూర్తిచేయాలి.

నిధుల విడుదలకు భరోసా




ప్రాజెక్టు పూర్తికి సుమారు రూ.10 వేల కోట్ల వ్యయం అంచనా వేయగా ఇప్పటివరకు రూ.6వేల కోట్లు ఖర్చుచేశారు. తొలిదశ పూర్తికి రూ.2,050 కోట్లు అవసరమని అధికారులు ప్రభుత్వానికి నివేదించారు. ఆ ని?ధులకు సీఎం చంద్రబాబు భరోసా ఇచ్చి వచ్చే ఏడాది ఆగస్టుకు తొలిదశ పూర్తిచేయాలని లక్ష్యంగా నిర్దేశించారు. దీంతో పెండింగ్ పనులపై ప్రాజెక్టు అధికారులు దృష్టిసారించారు. మూడు చోట్ల డ్యామ్‌ల నిర్మాణం ద్వారా రిజర్వాయర్ పనులు పూర్తయ్యాయి. టన్నెల్ తవ్వకాలు, హెడ్ రెగ్యులేటరీ నిర్మాణం, ఫీడర్ కాలువ తవ్వకాలు కూడా పూర్తయ్యాయి. అయితే దశాబ్దన్నర క్రితం తవ్విన ఫీడర్ కాలువ ప్రస్తుతం దెబ్బతింది.. దానిని ఆధునికీకరించాలని అధికారులు నివేదించడంతో ఆ పనులను ప్రభుత్వం మంజూరు చేసింది. అలాగే టన్నెళ్ల తవ్వకం పూర్తయినా రెండో సొరంగంలో సుమారు 4.50 కి.మీ లైనింగ్ చేయాల్సి ఉంది. అలా ఫీడర్ కాలువ బాగు, రెండో టన్నెల్ లైనింగ్‌తోపాటు కాకర్ల గ్యాప్ నుంచి లోయలోకి వెళ్లే గ్రామాల రోడ్డు మూసివేయడంతో ఆ ప్రాంతంలో ఉ ండే పది గ్రామాల వారు బయటకు వచ్చేందుకు ప్రత్యామ్నాయ రోడ్డు నిర్మించాల్సి ఉ ంది. వీటితోపాటు తూర్పు ప్రధాన కాలువ కోసం రిజర్వాయర్ వద్ద 40మీటర్ల ఎత్తులో హెడ్ రెగ్యులేటరీ, తీగలేరు కాలువకు నీరిచ్చేందుకు రిజర్వాయర్ వద్ద గేట్ల నిర్మాణం చేయాలి. ఇలా ఐదు పనులను తొలిదశ ప్రాజెక్టు పూర్తిలో కీలకమైన పెండింగ్ పనులుగా అధికారులు గుర్తించారు.

ఫీడర్ కాలువ బాగుకు టెండర్లు

ఐదు కీలక పనులలో ఒకటైన ఫీడర్ కాలువ ఆధునికీకరణకు రూ.370 కోట్లతో టెండర్లను పిలిచారు. ఈ నెలాఖరులోపు ఆ ప్రక్రియ పూర్తయి అనంతరం పనులు చేపట్టే అవకాశం ఉంది. ఇందులో 21.80 కి.మీ లైనింగ్, మూడుచోట్ల 5.32 కి.మీ కాంక్రీటు గోడల పనులు ప్రధానం. కాంక్రీటు గోడలు సకాలంలో పూర్తిచేస్తే లైనింగ్ పని మిగిలి ఉన్నప్పటికీ నీటిని ఇవ్వవచ్చని సమాచారం. రెండో టన్నెల్ లైనింగ్ పనులు 4.50 కి.మీ చేయాల్సి ఉండగా గ్యాంట్రీ విధానంలో వాటిని చేపడుతున్నారు. ప్రస్తుతం రెండు చోట్ల విడివిడిగా యంత్రాలతో పెడుతుండగా.. మరో రెండు చోట్ల కూడా యంత్రాలు పెట్టి త్వరితగతిన పూర్తికి చర్యలు చేపడుతున్నారు. తూర్పు ప్రధాన కాలువకు రిజర్వాయర్ నుంచి నీటిని ఇచ్చే హెడ్ రెగ్యులేటరీని సుమారు 40 మీటర్ల ఎత్తులో నిర్మించాల్సి ఉంది. ప్రస్తుతం 10 మీటర్ల ఎత్తు నిర్మాణానికి ఏర్పాట్లు చేశారు. ప్రతి పది మీటర్లకు ఒకసారి కాంక్రీటు వేసేలా చర్యలు చేపట్టారు.

# దొంతగని సైదులు మరణ వార్త తీవ్రంగా కలచివేసింది.

**దొంతగాని సైదులు పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలి. మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ బొల్లం మల్లయ్య యాదవ్.**



**నమస్తే హైదరాబాద్ :** మునగాల మండల పరిధిలోని నేలమర్రి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త దొంతగాని సైదులు అనారోగ్య కారణాలతో మరణించగా విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ బొల్లం మల్లయ్య యాదవ్ వారి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా బొల్లం మల్లయ్య యాదవ్ గారు మాట్లాడుతూ దొంతగాని సైదులు మరణవార్త తీవ్రంగా కలచివేసిందని వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ వారి కుటుంబానికి అండగా ఉంటానని మనోధైర్యం కల్పించి సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గం సీనియర్ నాయకులు సుంకరి అజయ్ కుమార్ బిఆర్ఎస్ పార్టీ మునగాల మండల అధ్యక్షుడు తొగరు రమేష్. ఉపాధ్యక్షుడు నాగిరెడ్డి కోల ఉపేందర్, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# కల్వకుర్తి సత్యసాయి మందిర్ ప్రారంభోత్సవంలోపాల్గొన్న...

**మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి. మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్. ఉప్పల ట్రస్ట్ అధినేత ఉప్పల వెంకటేష్ ....**



**నమస్తే హైదరాబాద్ :** శుక్రవారం కల్వకుర్తి నియోజకవర్గం కల్వకుర్తి పట్టణంలోని సత్యసాయి సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో భగవాన్ శ్రీ సత్యసాయి నూతన ఆలయం మరియు మందిరం ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు నిరంజన్ రెడ్డి , మాజీ శాసనసభ సభ్యులు జైపాల్ యాదవ్ , మాజీ మున్సిపల్ చైర్మన్ సత్యం తో కలిసి పాల్గొన్న ఉప్పల వెంకటేష్ .ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ రాచోటి శ్రీశైలం, మాజీ మార్కెట్ చైర్మన్ విజయ్ గౌడ్,మాజీ జడ్పిటిసి నరసింహ,దారమోని గణేష్,సుశీల, వహీద్ ,శేఖర గౌడ్,శ్రీనివాసులు,రవి, జ్యోతయ్య,వెంకటయ్య, దేవయ్య,కృష్ణ,ఖాజా,మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు ,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులతో కలిసి పాల్గొనడం జరిగింది.

# నమ్మిన సిద్ధాంతం కోసం యుద్ధం చేసిన మహోన్నత వ్యక్తి దొడ్డా సురేష్ బాబు.

**విలువలతో కూడిన రాజకీయం ఆయన సొంతం.**
**రాజకీయాలకతీతంగా అందరినీ ఆప్యాయంగా పలుకరించే వ్యక్తి సురేష్ బాబు.**
**వ్యక్తిగతంగా, పార్టీ పరంగా దొడ్డా సురేష్ లేని లోటు తీర్చలేనిది.**
**చిలుకూరు అంటే ముందుగా గుర్తొచ్చే పేరు దొడ్డా సురేష్.**
**దొడ్డా సురేష్ మరణవార్త తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించింది.**
**దొడ్డా సురేష్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలి...వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి.**
**దొడ్డా సురేష్ బాబు భౌతికకాయానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించిన మాజీ శాసనసభ్యుల,**
**బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ బొల్లం మల్లయ్య యాదవ్.లి**
**దొడ్డా సురేష్ బాబు అంతిమ యాత్రలో పాల్గొని పాడె మోసి మిత్రునికి కడసారి వీడ్కోలు పలికిన బొల్లం మల్లయ్య యాదవ్.**



**నమస్తే హైదరాబాద్ :** ఖచిలుకూరు బిఆర్ఎస్ మండల నాయకులు దొడ్డా సురేష్ బాబు గుండెపోటుతో మరణించగా విషయం తెలుసుకుని దొడ్డా సురేష్ బాబు భౌతికకాయానికి పూలమాలవేసి శ్రాద్ధాంజలి ఘటించి అంతిమయాత్రలో పాల్గొని పాడె మోసిన కోదాడ మాజీ శాసనసభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ బొల్లం మల్లయ్య యాదవ్. ఈ సందర్భంగా కోదాడ మాజీ శాసనసభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ బొల్లం మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ, నమ్మిన సిద్ధాంతాల కోసం యుద్ధం చేసిన మహోన్నత వ్యక్తి, నాకు అత్యంత ఆప్తుడు సన్నిహితుడు దొడ్డా సురేష్ బాబు ఇంక మన మధ్యన లేడు అనే ఆలోచన జీర్ణించుకోలేని పరిస్థితి. ఇది అబద్ధం అయితే బాగుండు అనిపిస్తుంది.రాజకీయాలకు అతీతంగా ఉన్నత విలువలతో కూడిన రాజకీయం చేస్తూ ఎంతో మంది హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోవడమే కాకుండా ఎన్నో సామాజిక కార్యక్రమాలతో ప్రజలను చైతన్యం చేసిన వ్యక్తి సురేష్ బాబు. సురేష్ బాబు లాంటి వ్యక్తిని కోల్పోవడం వ్యక్తిగతంగా, పార్టీ పరంగా తీర్చలేని లోటు. దొడ్డా సురేష్ బాబు పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా ఆ భగవంతుణ్ణి ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాడ సానుభూతి తెలియజేస్తున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు సుంకరి అజయ్ కుమార్,ఏలూరి వెంకటేశ్వరరావు, చిలుకూరు మండల పార్టీ అధ్యక్షులు అక్కినపల్లి జానకి రామ చారి,మాజీ జడ్పీటిసి బట్టు శివాజీ నాయక్, మాజీ జెడ్పీ కో ఆప్షన్ షేక్ జానిమియ, పిఏసియస్ చైర్మన్ అలసగాని జనార్ధన్, తాళ్ళూరి శ్రీనివాస్, సివియర్ నాయకులు కస్తూరి నర్సయ్య, కోదాడ పట్టణ అధ్యక్షులు షేక్ నయీమ్, కోదాడ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి శెట్టి సురేష్ నాయుడు, మునగాల మండల పార్టీ అధ్యక్షులు రమేష్, మాజీ సొసైటీ చైర్మన్ ముత్తవరపు రమేష్, మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ ఉద్దండు, సుంకర అభిధర్, పర్వాతనేని సందీప్ మండల పార్టీ కార్యదర్శి అంబాల రాంబాబు, గ్రామ శాఖ అధ్యక్షులు బెల్లంకొండ నాగయ్య, కోండా అన్నపూర్ణ, మైనార్టీ అధ్యక్షులు పాషా, కార్యదర్శి షేక్ మీరా, కాశయ్య, లింగరాజు శ్రీను, నర్సయ్య, షాఖీర్, యాదాస్ రాజు, రాంబాబు, వేంకటేశ్వర్లు,శ్రీను, నర్సయ్య, కాశయ్య వివిధ గ్రామాల మాజీ సర్పంచ్లు,మండల నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యకర్తలు మాజీ ప్రజా ప్రతినిధులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముత్తినేని వీరయ్య వర్మ జన్మదిన వేడుకలు



**నమస్తే హైదరాబాద్** తెలంగాణా రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ శ్రీ ముత్తినేని వీరయ్య వర్మ పుట్టినరోజు వేడుకలు కోదాడ పెరక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు బ్రెడ్లు అందజేశారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు తెలంగాణ రాష్ట్ర లారీ అసోసియేషన్ చైర్మన్ రామినేనీ శ్రీనివాసరావు మాట్లాడుతూ ముత్తినేని వీరయ్య వర్మ భవిష్యత్తులో మరెన్నో పదవులు అధిరోహించాలని మన పెటిక కులంలో ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఎల్లపుడు ఆయురారోగ్యాలతో ఉంటూ మన పెటిక కుల ఐక్యతకు అభివృద్ధికి పాటుపడాలని వారు కోరారు. ఈ కార్యక్రమంనికి కోదాడ పెటిక హాస్టల్ గౌరవ అధ్యక్షులు పాయిలి కోటయ్య , సూర్యాపేట జిల్లా కోశాధికారి బత్తిని కృష్ణమూర్తి, పెరిక హాస్టల్ మాజీ ప్రధాన కార్యదర్శి పత్తిపాక జనార్దన్ , కోదాడ పెటిక హాస్టల్ సహాయ కార్యదర్శి వనం నాగేశ్వరరావు, కోదాడ నియోజకవర్గ పెటిక కుల అధ్యక్షులు బుడిగెం కిరణ్ కుమార్, ఆమినాబాద్ మాజీ సర్పంచ్ మూత్తినేని కోటేశ్వరరావు, సూర్యాపేట జిల్లా కిసాన్ సెల్లు అధ్యక్షుడు బచ్చు అశోక్ , వెంకటేశ్వరరావు, ప్రజలు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

# బీసీ రిజర్వేషన్ల అమలుకు కేంద్రం ఆటంకం

**రాజకీయ ఉద్దేశంతోనే అడ్డగింత**
**బీసీ బిల్లు అమలుకు కేంద్రంపై రాష్ట్రం ఒత్తిడి తేవాలి**
**విలేకర్ల సమావేశంలో జూలకంటి**




**నమస్తే హైదరాబాద్** బీసీ రిజర్వేషన్ అమలులో కేంద్ర ప్రభుత్వం ఆటంకం కలిగించిందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం రాజకీయ ఉద్దేశంతోనే బీసీ రిజర్వేషన్ అమలు కాకుండా అడ్డుకుందని విమర్శించారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ అమలుకు రాష్ట్ర ప్రభుత్వం గతంలోనే అసెంబ్లీలో చర్చ పెట్టిందని ఆ సమయంలో అన్ని రాజకీయ పార్టీలు మద్దతు తెలిపాయని గుర్తు చేశారు. అసెంబ్లీ ఆమోదంతో బిల్లును రాష్ట్రపతి, గవర్నర్కు రాష్ట్ర ప్రభుత్వం పంపించిందని అక్కడ బిల్లు ఆమోదించకుండా కేంద్రం కావాలనే కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. గవర్నర్ రాష్ట్రపతి ఆమోదం తెలిపితే కోర్టుకు వెళ్లే పరిస్థితి ఉండకుండా ఉండేదని చెప్పారు. కులగణన చేసిన తర్వాతనే అసెంబ్లీలో బీసీ బిల్లు పెట్టారని బిసి రిజర్వేషన్ మధ్యప్రదేశ్ తమిళనాడు రాష్ట్రాలలో అమలవుతుందని తెలిపారు. బిజెపి యతర ప్రభుత్వాలు ఉన్న రాష్ట్రాలలో ప్రభుత్వాలను నిర్వీర్యం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్రలు పన్నుతోందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం రాజకీయంగా తమ అనుకూలంగా ఉంటే జమ్ము కాశ్మీర్లో 370 ఆర్టికల్ రద్దు చేశారని, ప్రజా ప్రతినిధుల చట్టం తీసుకొచ్చారని గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వానికి రాజకీయ ప్రయోజనాలే తప్ప ప్రజా ప్రయోజనాలు, సంక్షేమం పట్టిలేదని విమర్శించారు. బీసీ రిజర్వేషన్లు అడ్డుకుంటున్న వారిని ప్రజలు తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. ఎన్నికలు జరిపేందుకు ప్రభుత్వానికి ముంగిట అనేక అవకాశాలు ఉన్నాయని, దానిలో ప్రధానంగా సుప్రీంకోర్టుకు వెళ్లడమా.కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురావడమా.పాత రిజర్వేషన్ పద్ధతిన ఎన్నికల కు వెళ్లడమా. లేకపోతే పార్టీ పరంగా 42 శాతం రిజర్వేషన్ అమలు చేయడమా అనేది ప్రభుత్వంపై ఆధారపడి ఉందన్నారు. బిసి రిజర్వేషన్ అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వం అన్ని రాజకీయ పక్షాల నాయకులను ఢిల్లీకి తీసుకెళ్లి కేంద్రంపై బలమైన ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు. స్థానిక ప్రభుత్వాలు లేకపోవడం వల్ల గ్రామాల్లో అనేక సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కేంద్ర నుంచి వచ్చే నిధులు రాకుండా పోతున్నాయని అవేదన వ్యక్తం చేశారు. సత్వరమే స్థానిక సంస్థల ఎన్నికలు జరపాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. దీనికోసం ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, వన్ టౌన్ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి మండల కార్యదర్శి మూడవత్ రవి నాయక్, జిల్లా నాయకులు పాదూరి శశిధర్ రెడ్డి, రాగిరెడ్డి మంగారెడ్డి, నాయకులు గోవర్ధన, కోటిరెడ్డి, అరుణ, నాగేందర్, చారి తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్న వాహనపై డ్రైవర్ పై కేసు నమోదు... డిండి ఎస్సై బాలకృష్ణ...



**నమస్తే హైదరాబాద్** శనివారం ఉదయం 06.00 గంటల సమయంలో డిండి పోలీస్ వారు పెట్రోలింగ్ డ్యూటీ లో భాగంగా చెరుకుపల్లి గ్రామ శివారుకు వచ్చేసరికి అక్కడ వీరికి ఎదురుగా ఒక అశోక్ లేలాండ్ వెహికల్ టి ఎస్ 05యుఈ 6275 కలది అనుమానాస్పదంగా వస్తుండటంతో వీరు దానిని ఆపి తనిఖీ చేయగా అందులో ఏడు బస్తాలలో పిడిఎస్ రైస్ బియ్యం నింపబడి అక్రమంగా తరలిస్తుండగా అట్టి డ్రైవర్ని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేయడం జరిగింది అని డిండి ఎస్ఐ బాలకృష్ణ తెలిపారు.

# నారెడ్కో 15వ .హైదరాబాద్ సమగ్రాభివృద్ధికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉంది.

**రియల్ ఎస్టేట్ వేగంగా దూసుకెళ్తుంది..**
**ఎకరం 177 కోట్లు పలికింది**
**బిల్డర్లు మధ్య, దిగువ మధ్య తరగతి వర్గాలను దృష్టిలో పెట్టుకోవాలి.**
**భవిష్యత్తులో హైదరాబాదులో అన్ని ఎలక్ట్రికల్ బస్సులే....**
**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ....**

**నమస్తే హైదరాబాద్** హైదరాబాద్ మహానగరం సమగ్ర అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శుక్రవారం హైటెక్స్లో జరిగిన నేషనల్ రియల్ ఎస్టేట్ డెవలప్మెంట్ కౌన్సిల్ 15వ సమావేశంలో డిప్యూటీ సీఎం ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు.

తెలంగాణ ప్రజలు ఆతిథ్యానికి ఇచ్చినంత ప్రాధాన్యత దేశంలోని ఏ రాష్ట్రంలో కనబడదు, స్నేహితులు, బంధువులు ఇంటికి వస్తే ఆ రోజు పండుగ జరుపుకునే మనస్తత్వం తెలంగాణ ప్రజలది అన్నారు. రాష్ట్రంలో పర్యాటక రంగ అభివృద్ధిలో బిల్డర్లు, రియల్టర్లు భాగస్వాములు కావాలని డిప్యూటీ సీఎం పిలుపునిచ్చారు. దట్టమైన అడవులు, వాటి లోపల ఉన్న జలపాతాలు, టైగర్ ఫారెస్ట్ లు ఉన్నాయన్నారు. హైదరాబాదులో అంతర్జాతీయ విమానాశ్రయం, మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉన్నాయి రియల్టర్లు వివిధ వర్గాలను ఆ ప్రాంతాలకు విరివిగా తీసుకువెళ్లాలని డిప్యూటీ సీఎం కోరారు.

ప్రతి సంవత్సరం పట్టణ అభివృద్ధికి ప్రణాళిక వ్యయం లో భాగంగా బడ్జెట్లో పదివేల కోట్లు కేటాయిస్తున్నాం అన్నారు. రెండు సంవత్సరాల్లో 20 వేల కోట్లు కేటాయించి




చేపట్టిన పనుల ఫలితాలు ఇప్పుడు ఇప్పుడే కనిపిస్తున్నాయి, ఈ పనులు హైదరాబాద్ రూపురేఖలను మారుస్తాయి అన్నారు.

ఇటీవల 39 ఎస్ టి పి ట్రీట్మెంట్ ప్లాంట్స్ పనులకు ఆమోదం తెలిపారు.

సీనరేజి ప్లాంట్లు, తాగునీటి అవసరాల కోసం సుమారు 11,927 కోట్లు ఖర్చు చేస్తున్నాం అన్నారు. 13,704 కోట్ల వ్యయంతో మరికొన్ని తాగునీటి, సీవరేజీ ప్లాంట్ పనులు ప్రతిపాదనలో ఉన్నాయని వివరించారు. మొత్తంగా సీవరేజీ, తాగునీటి సరఫరా కోసం 25,631 కోట్లు ఖర్చు చేస్తున్నామని వివరించారు. ప్రభుత్వ వేలంలో ఎకరం 177 కోట్లు పలికిందంటే హైదరాబాదులో రియల్ ఎస్టేట్ ఎంత వేగంగా దూసుకు వెళ్తుందో అర్థమవుతుంది అన్నారు. ఈ వేలము లో పాల్గొన్న 25 మంది బిల్డర్లు ఎకరాకు 150 కోట్ల వరకు ధరను కోట్ చేశారని డిప్యూటీ సీఎం వివరించారు.

ప్యారడైజ్ జంక్షన్ నుంచి నేషనల్ హైవేను కలుపుతూ ఎలివేటెడ్ కారిడార్ నిర్మించేందుకు 1,487 కోట్లు ఖర్చు చేస్తున్నామని వివరించారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా ఢిల్లీలో మకాం వేసి కేంద్ర డిఫెన్స్ మంత్రిని ఒప్పించి రక్షణ శాఖ భూములను వినియోగించుకునేందుకు అనుమతి సాధించారని డిప్యూటీ సీఎం తెలిపారు. షామీర్పేటలో 3,619 కోట్లతో రోడ్డు వెడల్పు పనులు చేపడుతున్నామని వివరించారు. దేశంలోని ఇతర ఏ నగరాల్లో లేనివిధంగా 24 గంటలు నాణ్యమైన విద్యుత్తు, మంచినీటి సరఫరా హైదరాబాద్ నగరంలోనే జరుగుతుంది అన్నారు.

గతంలో ఉన్న మంజీరా, గండిపేటకు తోడు గోదావరి నీళ్లు తరలిస్తున్నాము ఇవి నగర ప్రజలకు పరిశ్రమలకు పెద్ద ఆస్తి అన్నారు. హైదరాబాద్ నగరం లోని సరస్సులు, అందమైన రాతిగుట్టలు, పార్కులను కాపాడి భవిష్యత్తు తరాలకు అందించాలి అన్నారు. ప్రజా ప్రభుత్వం బిజినెస్ ఫ్రెండ్లీ ప్రభుత్వం అన్నారు. బిల్డ్ నౌ డిజిటల్ ప్లాట్ ఫామ్ ఏర్పాటుచేసి నిర్మాణ అనుమతులను నిర్ణీత కాలవ్యవధిలో పూర్తిచేసేలా పసుపు ఏర్పాట్లు చేసింది అన్నారు.

హైదరాబాదులో క్లీన్ అండ్ గ్రీన్ సిటీగా మార్చే క్రమంలో డీజిల్ బస్సుల స్థానంలో ఎలక్ట్రిక్ వాహనాలు తీసుకు వస్తున్న అన్నారు.

భవిష్యత్తులో హైదరాబాద్ నగరంలో అన్ని ఎలక్ట్రికల్ బస్సులే ఉంటాయి అని తెలిపారు. పర్యావరణాన్ని దృష్టిలో పెట్టుకుని ఎలక్ట్రిక్ వాహనాలకు పన్ను మినహాయింపులు ఇచ్చాం అన్నారు. విద్య, వైద్యం రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యత రంగాలు అన్నారు. ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్ తో ఉచితంగా విద్యను అందించేందుకు ఒక్కో పాఠశాల 25 కోట్లతో 25 ఎకరాల విస్తీర్ణంలో నిర్మిస్తున్నాం, ఇందుకుగాను 11,500 కోట్ల బడ్జెట్

7లో

# బి.సీ లకు దయాకర్‌రావు చేసిందేంది..?

- బీసీల గురించి దయాకర్‌రావు వ్యాఖ్యలు మాట్లాడడం హాస్యాస్పదం
- నీ రాజకీయ జీవితంలో ఏనాడైనా బీసీల గురించి కొట్లాడావా..?
- బీసీ లపై కాంగ్రెస్ చిత్తశుద్ధిని శంకిస్తే పుట్టగతులుండవ్
- బలహీన వర్గాల గురించి దేశంలో పోరాటం చేస్తున్నదే కాంగ్రెస్
- బీసీల బిల్లుపై అసెంబ్లీలో మద్దతు...మండలిలో వ్యతిరేకించిది బీఆర్ఎస్
- ముందు బీసీల రిజర్వేషన్లపై బీఆర్ఎస్ స్టాండ్ ఏంటో తెలుసుకో
- దయాకర్‌రావు వ్యాఖ్యలను బీసీ సమాజం విశ్వసించదు
- యువజన కాంగ్రెస్ వర్ధన్నపేట నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ మండల ఉపాధ్యక్షుడు కుల్ల యాకాంతం




**నమస్తే హైదరాబాద్ :** బీసీల గురించి కామారెడ్డి డిక్లరేషన్‌లో హామీ ఇచ్చి ప్రజల దీవెనలతో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుండి నేటి వరకు ఇచ్చిన హామీ అమలుకు బీసీలకు న్యాయం చేసేందుకు చట్టాలను గౌరవిస్తూ ఎలాంటి పరిస్థితుల్లో ఇబ్బందులు రాకుండా ఉండేందుకు కుల గణన మొదలుకుని కమీషన్ సహా అన్ని చర్యలు తీసుకున్న సంగతి దయాకర్‌రావు మరిచిపోయి మాట్లాడడం ఆయనకు బీసీల పట్ల ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమని యువజన కాంగ్రెస్ వర్ధన్నపేట నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ మండల ఉపాధ్యక్షుడు కుల్ల యాకాంతం అన్నారు.

శుక్రవారం దయాకార్‌రావు హనుమకొండలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై చేసిన వ్యాఖ్యలపై ఆయన కౌంటర్ ఇచ్చారు. ఈ సందర్భంగా యాకాంతం మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి ఎదుగుదలను చూసి ఓర్వలేని దయాకర్‌రావు పిచ్చి పిచ్చిగా మాట్లాడితే నీ మాటలు నమ్మడానికి ప్రజలు ఎవరు సిద్ధంగా లేరని అన్నారు. గతం 3 దశాబ్దాలుగా నువు చేస్తున్న కుట్ర రాజకీయాలను భరించిన ప్రజలే ఎలాంటి రాజకీయ అనుభవం లేని వ్యక్తి చేతిలో నిన్ను ఓటమి పాలు చేసి ఇంటికి సాగనంపారనే విషయాన్ని మరిచి మాట్లాడితే రానున్న రోజుల్లో మరింత దిగజారి పోవడం ఖాయని అన్నారు.

దయాకర్‌రావు రాజకీయ జీవితంలో అంత ఇంత అనుభవం అని చెప్పుకునే నువ్వు రాజకీయ జన్మనిచ్చిన పార్టీకి ద్రోహం చేసి మంత్రి పదవి సాధించిన విషయం రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు తెలిసిన విషయమేనని అన్నారు. నీ కుట్ర రాజకీయాలతో నీకంటే చిన్న వాడ్కైన రేవంత్‌రెడ్డి అంచెలంచెలుగా ఎదుగుతున్న తీరును ఓర్వలేక నువు చేసిన కుట్రలు ఎక్కడా ఫలించక నేడు ఆదే కుట్ర రాజకీయాలు ప్రజలకు తెలిసి నిన్ను ప్రజాక్షేత్రంలో లేకుండా చేశారని యాకాంతం అన్నారు.

బీసీలపై ప్రేమ ఒలకబోస్తున్న దయాకర్‌రావు ఏనాడ్కైనా రోడ్డుపైకి వచ్చి బీసీలకు న్యాయం చేయాలని పోరాడిన సంధర్భాలు ఉన్నాయా..? అని యాకాంతం ప్రశ్నించారు. దేశవ్యాప్తంగా ఉన్న బీసీల కోసం వారికి న్యాయంగా దక్కాల్సిన రాజకీయ. ఉద్యోగ, విద్యపై పోరాటం చేస్తున్న కాంగ్రెస్ పార్టీపై అవాకులు చెవాకులు పెలితే రానున్న రోజులు నిన్ను , నీ పార్టీని నామరూపాలు లేకుండా బీసీ సమాజం చేస్తుందనే విషయాన్ని మరిచి మాట్లాడితే తగిన పరిణామాలు తప్పవని అన్నారు.బీసీల రిజర్వేషన్ల గురించి ముందు బీఆర్ఎస్ చిత్తశుద్ధి ఏమిటో మీ అధిష్టానం దగ్గర తేల్చుకుని ప్రజల ముందు మాట్లాడితే బాగుంటుందని అంతేగాని అవకాశం వచ్చిందని కేవలం రాజకీయ విమర్శల కోసం బీసీల అంశాన్ని ముందు పెట్టి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని, కాంగ్రెస్ పార్టీపై పనికిరాని వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని అన్నారు. ఏనాటికైనా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించే పార్టీ కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని అన్నారు. బీసీల రిజర్వేషన్లపై దొంగ ఏడుపు నటిస్తున్న బీజేపీ , బీఆర్ఎస్‌ల కుట్రలు ప్రజలు ఇప్పటికే గుర్తించారని రానున్న ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పి రెండు పార్టీలను రాష్ట్రంలో భూస్థాపితం చేయడం ఖాయమని కుల్ల యాకాంతం తెలిపారు.

# నారెడ్కో 15వ .హైదరాబాద్ సమగ్రాభివృద్ధికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉంది.

కేటాయించి పాఠశాలల నిర్మాణానికి టెండర్లు పిలిచాము అన్నారు. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో ఆసుపత్రులను అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. నేరెడ్కో ప్రతినిధులు సి ఎస్ ఆర్ నిధులను విద్య, వైద్యరంగంపై పెద్ద మొత్తంలో ఖర్చు చేయండి, ఖర్చు చేసిన నిధులకు సంబంధించి జిల్లా కలెక్టర్ల ద్వారా సర్టిఫికెట్లు పొందండి అని సూచించారు.

విల్లాలు, హై రైజ్ బిల్డింగులకే పరిమితం కావొద్దు మధ్యతరగతి దిగువ మధ్యతరగతి వర్గాల ను దృష్టిలో పెట్టుకొని నిర్మాణాలు చేయండి అన్నారు. రియల్టర్లు, బిల్డర్లను రాష్ట్ర ప్రభుత్వం సంపద సృష్టికర్తలుగా గౌరవిస్తుంది. మీ సమస్యలను పరిష్కరించేందుకు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందనీ డిప్యూటీ సీఎం తెలిపారు. హైదరాబాదులో జరుగుతున్న అభివృద్ధిని ప్రాపర్టీ షో ద్వారా రాష్ట్ర ప్రజలకు తెలియజేస్తూ అభివృద్ధికి దోహదపడుతున్న నేరెడ్కో బృందానికి ముఖ్యమంత్రి లేబర్ రెడ్డి యావత్ క్యాబినెట్ పక్షాన అభినందనలు అని డిప్యూటీ సీఎం మల్లు బట్టు విక్రమార్క తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ వ్యతిరేకుల దిష్టిబొమ్మ దగ్ధం :బీసీ నేత బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్



**నమస్తే హైదరాబాద్ :** మాకు రావలసిన వాటా రానీయకుండా రిజర్వేషన్ వ్యతిరేకులు కుట్రలు పన్నుతున్నారని జనాభాలో 60 శాతానికి పైగా ఉన్నటువంటి బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తుంటే ఓర్వలేక కొంతమంది రెడ్డి జాగృతి సంస్థకు చెందినటువంటి నాయకులు హైకోర్టుకు వెళ్లి బీసీ రిజర్వేషన్లు అడ్డుకోవడం చాలా సిగ్గుచేటని బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షులు బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్ అన్నారు బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే ఇవ్వడాన్ని నిరసిస్తూ ఈ రోజు స్థానిక మిర్యాలగూడ పట్టణంలో రాజీవ్ చౌరస్తా వద్ద రిజర్వేషన్ వ్యతిరేకుల దిష్టి బొమ్మను దగ్ధం చేశారు ఇప్పటికైనా బీసీల ఎంత ఐక్యంగా ఉండి రాజ్యాధికారం దిశగా కృషి చేయాలని మేమెంతో మాకు అంత వాటాకై ఐక్యంగా ఉండకపోతే భవిష్యత్తులో బీసీలు వెనుకబడిపోతారని అన్నారు. రిజర్వేషన్ వ్యతిరేకులని గ్రామాలలో తిరగనీయకుండా తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారుఅంతే కాకుండా 100 సంవత్సరాల నుంచి ఇవ్వని బీసీ రిజర్వేషన్లు ఇప్పుడైనా ఇస్తారు అనుకున్నాను కానీ రిజర్వేషన్ల వ్యతిరేకులు ఉన్నంతకాలం మనకు రిజర్వేషన్లు దక్కేలా లేవు బీసీలు ఓట్లు కావాలి కానీ బీసీలు విద్య ఉద్యోగ ఆర్థిక రాజకీయ రంగాల్లో ముందు ఉండడం బీసీ వ్యతిరేకులకు ఇష్టం లేదు అందుకే అందుకోసమే మనం ఓటు ద్వారా ఈ వ్యతిరేకులకు ఎలక్షన్ టైం లో నోటా ద్వారా మన హక్కును మనమే కాపాడుకుందాం ఈ కార్యక్రమంలో :బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు యర్రబెల్లి దుర్గయ్య రజక, బీసీ యువజన సంఘం పట్టణ కార్యదర్శి దోనేటి శేఖర్ ముదిరాజ్, బీసీ జేఏసీ మిర్యాలగూడ నియోజకవర్గం అధ్యక్షులు గుండెబోయిన నాగేశ్వరావు యాదవ్, బీసీ విద్యార్థి సంఘం జిల్లా కార్యదర్శి భూపతి నరేష్ గౌడ్, బీసీ యువజన సంఘం నాయకులు జానపాటి రవి రజక, గుండెపూరి సత్యనారాయణ రజక, బంటు సత్యచంద్ర ముదిరాజ్, చాకలి బాలయ్య, పిట్టల శ్రీనివాస్, ఘంటా రాంబాబు యాదవ్, బంటు సైదులు ముదిరాజ్, భాషం శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు

# దొడ్డ సురేష్ బాబు భౌతిక కాయానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించిన మాజీ శాసనసభ్యులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు బొల్లం మల్లయ్య యాదవ్

**నమ్మిన సిద్ధాంతం కోసం యుద్ధం చేసిన మహోన్నత వ్యక్తి దొడ్డా సురేష్ బాబు**

**రాజకీయాలకతీతంగా అందరినీ ఆప్యాయంగా పలుకరించే వ్యక్తి సురేష్ బాబు**

**దొడ్డా సురేష్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి**

**దొడ్డా సురేష్ బాబు అంతిమ యాత్రలో పాల్గొని పాడె మోసి మిత్రునికి కడసారి వీడ్కోలు పలికిన బొల్లం మల్లయ్య యాదవ్.**






**నమస్తే హైదరాబాద్ :** సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం చిలుకూరు మండల కేంద్రంలోని చిలుకూరు %దీ=ూ% మండల నాయకులు దొడ్డా సురేష్ బాబు గుండెపోటుతో మరణించగా విషయం తెలుసుకుని దొడ్డా సురేష్ బాబు భౌతికకాయానికి పూలమాలవేసి శ్రాద్ధాంజలి ఘటించి అంతిమయాత్రలో పాల్గొని పాడె మోసిన కోదాడ మాజీ శాసనసభ్యులు, బి ఆర్ ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ బొల్లం మల్లయ్య యాదవ్ గారు మాట్లాడుతూ లినమ్మిన సిద్ధాంతాల కోసం యుద్ధం చేసిన మహోన్నత వ్యక్తి, నాకు అత్యంత ఆప్తుడు సన్నిహితుడు దొడ్డా సురేష్ బాబు ఇంక మన మధ్యన లేడు అనే ఆలోచన జీర్ణించుకోలేని పరిస్థితి. ఇది అబద్ధం అయితే బాగుండు అనిపిస్తుంది.రాజకీయాలకు అతీతంగా ఉన్నత విలువలతో కూడిన రాజకీయం చేస్తూ ఎంతో మంది హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోవడమే కాకుండా ఎన్నో సామాజిక కార్యక్రమాలతో ప్రజలను చైతన్యం చేసిన వ్యక్తి సురేష్ బాబు. సురేష్ బాబు లాంటి వ్యక్తిని కోల్పోవడం వ్యక్తిగతంగా, పార్టీ పరంగా తీర్చలేని లోటు,దొడ్డా సురేష్ బాబు పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా ఆ భగవంతుణ్ణి ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాడ సానుభూతి తెలియజేస్తున్నాను. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు సుంకరి అజయ్ కుమార్,ఏలూరి వెంకటేశ్వరరావు,చిలుకూరు మండల పార్టీ అధ్యక్షులు అక్కినపల్లి జానకి రామ చారి,మాజీ జడ్పీటిసి బట్టు శివాజీ నాయక్, మాజీ జెడ్పీ కో ఆప్షన్ షేక్ జానిమియ,పిఎసియస్ చైర్మన్ అలసగాని జనార్ధన్,తాళ్ళూరి శ్రీనివాస్, సివియర్ నాయకులు కస్తూరి నర్సయ్య,కోదాడ పట్టణ అధ్యక్షులు షేక్ నయీమ్, కోదాడ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి శెట్టి సురేష్ నాయుడు,మునగాల మండల పార్టీ అధ్యక్షులు రమేష్, మాజీ సొసైటీ చైర్మన్ ముత్తవరపు రమేష్, మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ ఉద్దండు,సుంకర అభిధర్,పర్వాతనేని సందీప్ మండల పార్టీ కార్యదర్శి అంబాల రాంబాబు, గ్రామ శాఖ అధ్యక్షులు బెల్లంకొండ నాగయ్య,కోండా అన్నపూర్ణ, మైనార్టీ అధ్యక్షులు పాషా, కార్యదర్శి షేక్ మీరా,కాశయ్య లింగరాజు.శ్రీను, నర్సయ్య,షాఖీర్ ,యాదాస్ రాజు, రాంబాబు, వేంకటేశ్వర్లు,శ్రీను, నర్సయ్య,కాశయ్య వివిధ గ్రామాల మాజీ సర్పంచ్లు,మండల నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు,కార్యకర్తలు మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలను పరిశీలించిన కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు భాను ప్రకాష్



**నమస్తే హైదరాబాద్ :**మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలను మరియు పీ.ఎం .శ్రీ ఎం.ఆర్సి. వీపనగండ్ల పాఠశాలను కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు భాను ప్రకాష్ శుక్రవారం రోజు సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కస్తూర్బా పాఠశాలల్లో పదవ తరగతి విద్యార్థుల సామర్థ్యాలను సబ్జెక్టు వారీగా పరిశీలించి ఏ సబ్జెక్టులో అయితే వెనకబడి ఉన్నారో ఆ సబ్జెక్టు పైన ప్రత్యేక దృష్టి పెట్టి కృషి చేయాలని అన్నారు. అనంతరం ఉపాధ్యాయులకు తగు సూచనలను చేయడం జరిగింది. అలాగే మధ్యాహ్న భోజనం పరిశీలించి మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని అన్నారు. అనంతరం పీ.ఎం. శ్రీ ఎం. ఆర్. సి. వీపనగండ్ల పాఠశాలను సందర్శించి పాఠశాలలో ఫ్లన్ సంబంధించి తెలుగు, ఆంగ్లం, గణితం విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సాయి లత ,ఉపాధ్యాయులు మమత, పారిజాత, జ్యోతి, రేవతి, రాధిక,సి.ఆర్పి. వెంకటేష్ పాల్గొన్నారు.

# ప్రజలు సమాచారం కోసం దరఖాస్తు చేసుకుంటే అధికారులు పరిశీలించి సమాచారం ఇవ్వాలి





**నమస్తే హైదరాబాద్** సమాచార హక్కు చట్టం, 2005 అక్టోబర్ 12 న అమల్లోకి వచ్చి 20 ఏళ్లు పూర్తయిన సందర్భంగా, సమాచార హక్కు చట్టం జాతీయ వారోత్సవాలు శుక్రవారం రోజు తాసిల్దార్ కార్యాలయం దగ్గర నిర్వహించారు. వీపనగండ్ల మండలంలోని తహశీల్దార్ కార్యాలయంలో పనిచేసే సిబ్బందికి మరియు కార్యాలయానికి వివిధ పనుల నిమిత్తం వచ్చిన ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ ఆర్.వరలక్ష్మి మరియు పి ల్ ఓ నాయబ్ తహశీల్దార్ గడ్డం శివకుమార మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం ఎలా అమ లులోకి వచ్చింది, ఈ చట్టం యొక్క ప్రధాన లక్ష్యం ప్రభుత్వ కార్యకలాపాలలో పారదర్శకత, జవాబుదారీతనం పెంపు, మరియు పౌరులకు ఉత్తమ సేవలు కల్పించడమని, ఎవరైన సమాచారం కోసం దరఖాస్తు చేసుకుంటే పరిశీలించి సత్వరంగా ఇవ్వడానికి ముందంజలో ఉండాలని సిబ్బందికి సూచించారు. ఆర్టీఐ దరఖాస్తు విధానం, దరఖాస్తుల స్వీకరణ, దరఖాస్తు ఫీజు, ఇవ్వాల్సిన సమాచారం %ఆ% అప్పీలు వ్యవస్థల గురించి సిబ్బందికి తెలియచేశారు. ఇట్టి కార్యక్రమంలో తహశిల్దార్ కార్యాలయ సిబ్బంది మరియు కార్యాలయానికి వివిధ పనుల నిమిత్తం వచ్చిన ప్రజలు పాల్గొన్నారు.

# సినిమా



## పెళ్లి వార్తలపై కుండబద్దలు కొట్టిన త్రిష.

సినిమా ఇండస్ట్రీలో ఎప్పుడూ సింగిల్‌గా ఉంటూ.. లైమ్ లైట్‌లో ఉండే స్టార్ హీరోయిన్ త్రిష. వయసు 40 దాటిన తర్వాత కూడా వరస సినిమాలు చేస్తూనే ఉంది ఈ బ్యూటీ. సినిమాలు మాత్రమే కాదు.. పెళ్లి న్యూస్‌తో కూడా ఎప్పుడూ ట్రెండింగ్‌లోనే ఉంటుంది ఈ చెన్నై బ్యూటీ. తాజాగా మరోసారి పెళ్లి వార్తలతో సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోంది. గత కొన్ని రోజులుగా త్రిష పెళ్లి ఫిక్స్ అయిపోయిందట.. అనే రూమర్లు టాలీవుడ్, కోలీవుడ్ సర్కిల్స్‌లో హాట్ టాపిక్‌గా మారాయి.గుర్తుందా..? కొన్నేళ్ల కింద త్రిష చెన్నైకి చెందిన బిజినెస్ మాన్ వరుణ్ మణియన్‌తో నిశ్చితార్థం చేసుకుంది. గ్రాండ్‌గా జరిగిన ఆ ఎంగేజ్‌మెంట్.. ఆ తర్వాత కొన్ని నెలల్లోనే రద్దు అయిపోయింది. ఆ తర్వాత త్రిష కెరీర్‌పైనే దృష్టి పెట్టి వరుస సినిమాలు చేసింది. అయితే ఆ బ్రేక్-అప్ వెనక కారణాలపై కూడా అప్పట్లో ఎన్నో కథనాలు వచ్చాయి. ఫ్యామిలీ ఇష్యూస్, లైఫ్‌స్టైల్ డిఫరెన్స్ అంటూ గాసిప్స్ బాగానే వచ్చాయి. అంతే కాదు త్రిషకు తోటి హీరోలతో రిలేషన్ రూమర్స్ కూడా చాలా సార్లు వచ్చాయి. శింబుతో విన్నైతాండి వరువాయా సమయంలో కెమిస్ట్రీ రియల్ లైఫ్‌లోకి వెళ్ళిందంటూ వార్తలు వచ్చాయి. ఆ తర్వాత సిద్ధార్థ్‌తో ఆమె ఫ్రెండ్‌షిప్ కూడా కొత్త మసాలా ఇచ్చింది. ఒక్క దశలో త్రిష, దళపతి విజయ్ కాంబినేషన్ కూడా చర్చల్లోకి వచ్చింది. ఇప్పటికీ ఈ ఇద్దరి మధ్య ఏదో ఉందనే వార్తలు కోలీవుడ్‌లోనూ వినిపిస్తూనే ఉంటాయి. కానీ ప్రతిసారి త్రిష సైలెన్స్ మెయింటైన్ చేస్తూ, ఎప్పటిలాగే తన ప్రైవేట్ లైఫ్ గురించి నోరు విప్పలేదు. ఇప్పుడు మళ్లీ ఓ కొత్త బిజినెస్ మాన్ త్రిష జీవితంలోకి ఎంటర్ అయ్యాడని వార్తలు నెట్టింట వైరల్ అయ్యాయి. చెన్నైలోని ఓ ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీకి సంబంధించిన వ్యక్తి అని చాలా సైట్స్ ఊదరగొట్టాయి. ఇద్దరూ గత ఏడాది నుంచి క్లోజ్‌గా ఉన్నారని.. ఇప్పుడు పెళ్లి డిస్కషన్స్ ఫైనల్ స్టేజ్‌లో ఉన్నాయంటూ న్యూస్ సర్కులేట్ అయింది. అయితే త్రిష మాత్రం ఈ వార్తలపై ఘాటుగా రియాక్టయింది. నా జీవితాన్ని ప్లాన్ చేస్తున్నవారిని నేను ప్రేమిస్తా.. హనిమూన్ షెడ్యూల్ కూడా చెబుతారని వెయిటింగ్ అంటూ త్రిష సెటైరికల్ పోస్ట్ పెట్టింది. దీంతో మరోసారి ఆమె పెళ్లి వార్తలను ఖరాఖండిగా ఖండించినట్లైంది.వయసు 42 దాటినా.. త్రిష గ్లామర్, గ్రేస్ మాత్రం ఇంకా తగ్గలేదు. ప్రస్తుతం తెలుగులో విశ్వంభర, తమిళంలో సూర్య కరుప్పుతో పాటు మరిన్ని సినిమాలు చేస్తుంది.





# పోషకాల సిరులు..

## సన్‌ఫ్లవర్ సీడ్స్ రోజూ తింటే ఈ సమస్యలన్నీ దూరం..!

పొద్దుతిరుగుడు విత్తనాల గురించి చెప్పాలంటే, మనం తరచుగా వాటిని సలాడ్లు, పెరుగు, స్మూతీలు లేదా చిరుతిండిగా తీసుకుంటాము. పొద్దుతిరుగుడు విత్తనాలలో ప్రోటీన్, ఫైబర్, విటమిన్ %జు%, మెగ్నీషియం, సెలీనియం, అనేక ఇతర పోషకాలు ఉంటాయి. ఇవి శరీరానికి అనేక విధాలుగా ప్రయోజనకరంగా ఉంటాయి. పొద్దుతిరుగుడు విత్తనాలను మీ ఆహారంలో చేర్చుకోవడం వల్ల గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. ఈ విత్తనాలు ఎముకలు, కండరాలను బలోపేతం చేయడంలో ప్రయోజనకరమైన ప్రభావాన్ని చూపుతాయి.ఈ గింజల్లో ఉండే విటమిన్ బి6, విటమిన్ ఇ, ఐరన్, సెలీనియం జుట్టు రాలకుండా చూస్తాయి. జుట్టును బలంగా, ఒత్తుగా మారుస్తాయి. సన్‌ఫ్లవర్ సీడ్స్ తింటే ఎక్కువసేపు ఆకలి వేయదు. దీంతో బరువు అదుపులో ఉంటుంది. అందుకే బరువు తగ్గాలని చూసేవారు ఈ గింజలు తినడం మంచిది. ఈ గింజల్ని తినడం వల్ల ఎముకలు బలంగా, ఆరోగ్యంగా ఉంటాయి. వీటిలో ఉండే మెగ్నీషియం, కాపర్, కాల్షియం ఆస్టియోపొరోసిస్ వంటి సమస్యల ప్రమాదాన్ని తగ్గిస్తాయి.

ఈ గింజల్లో ఫైబర్, ప్రోటీన్ ఎక్కువగా ఉంటాయి. వీటిని తినడం వల్ల రక్తంలో షుగర్ లెవెల్స్ అదుపులో ఉంటాయి. షుగర్ ఉన్నవారికి ఎంతో మేలు చేస్తాయి. ఇందులో ఉండే పొటాషియం రక్తపోటును అదుపులో ఉంచుతుంది. హైబీపీ ఉన్నవారు ఈ గింజలు తింటే ఎంతో మేలు కలుగుతుంది. సన్‌ఫ్లవర్ సీడ్స్‌లో మెగ్నీషియం సమృద్ధిగా ఉంటుంది. వీటిని తినడం వల్ల మెదడు పనితీరు బాగుంటుంది. ఆందోళన, ఒత్తిడి తగ్గుతాయి.సన్‌ఫ్లవర్ సీడ్స్‌లో విటమిన్ ఇ ఉంటుంది. ఇది చర్మాన్ని ఫ్రీ రాడికల్స్ వల్ల నష్టం కలగకుండా కాపాడుతుంది. తద్వారా చర్మం మృదువుగా, కాంతివంతంగా మారుతుంది. సన్‌ఫ్లవర్ సీడ్స్‌లో విటమిన్ ఎ, మెగ్నీషియం ఉంటాయి. ఇవి గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. చెడు కొలెస్ట్రాల్‌ను కూడా తగ్గిస్తాయి. ఈ గింజల్లో విటమిన్ ఇ, జింక్, సెలీనియం వంటి పోషకాలు ఉంటాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచుతాయి. తద్వారా జలుబు, ఫ్లూ వంటి సమస్యలు రాకుండా చూసుకోవచ్చు.



## పెరుగు తినడానికి ఏది బెస్ట్ టైమ్..? తప్పక తెలుసుకోండి.. లేకపోతే..

పెరుగు ఆరోగ్యానికి చాలా మంచిదని మనందరికీ తెలుసు. దీన్ని ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల ఎముకల బలం పెరగడం, జీర్ణక్రియ మెరుగుపడటం లాంటి అనేక ప్రయోజనాలు లభిస్తాయి. అయితే పెరుగు తినడానికి సరైన సమయం, సరైన పద్ధతి తెలిస్తే, ఆ ప్రయోజనాలను మనం రెట్టింపు చేసుకోవచ్చు. పెరుగు తినడంపై ఆయుర్వేదం చెప్పిన ముఖ్యమైన నియమాలను ఇప్పుడు చూద్దాం.ప్రతిరోజూ పెరుగు తినడం మంచిదేనా..?

తప్పకుండా మంచిది. పెరుగు అనేది ప్రోబయోటిక్స్‌కు గొప్ప వనరు.

జీర్ణక్రియకు మేలు: ఇందులో ఉండే మంచి బ్యాక్టీరియా పేగు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. వేయించిన జీలకర్ర పొడితో కలిపి తింటే మలబద్ధకం, అజీర్ణం వంటి కడుపు సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది.

శక్తి పెరుగుతుంది: పెరుగులో పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. ఇది శరీరంలో శక్తి స్థాయిలను పెంచుతుంది. అలసటగా, బలహీనంగా అనిపించినప్పుడు పెరుగు క్రమం తప్పకుండా తీసుకోవడం చాలా ప్రయోజనకరం.

జుట్టు, చర్మానికి: పెరుగును జుట్టుకు రాస్తే చుండ్రు తగ్గుతుంది. చర్మానికి పూస్తే టానింగ్ సమస్య తగ్గి, చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. బరువు తగ్గడానికి కూడా ఇది ఉపయోగపడుతుంది.

పెరుగు ఎప్పుడు తినకూడదు?

ఆయుర్వేద నిపుణుల ప్రకారం.. కొన్ని సమయాల్లో పెరుగు తినడం ఆరోగ్యానికి మంచిది కాదు:

రాత్రి పూట వద్దు: పెరుగు చల్లబరిచే గుణం కలిగి ఉంటుంది. రాత్రిపూట మన శరీర ఉష్ణోగ్రత తగ్గుతుంది కాబట్టి ఈ సమయంలో పెరుగు తింటే జలుబు, దగ్గు, సైనస్ లేదా కఫం పెరిగే అవకాశం ఉంటుంది. ముఖ్యంగా చలికాలంలో ఉదయం లేదా రాత్రి పూట పెరుగు తినడం పూర్తిగా మానుకోవడం మంచిది.

ఎవరు పెరుగు తినొద్దు..?

పెరుగు మంచిదే అయినా కొన్ని ఆరోగ్య సమస్యలు ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలి:

గుండె జబ్బులు, కొలెస్ట్రాల్: అధిక కొలెస్ట్రాల్ లేదా గుండె జబ్బులు ఉన్నవారు పెరుగును మితంగా తీసుకోవాలి. వీలైనంత వరకు తక్కువ కేలరీలు ఉన్న పెరుగును ఎంచుకోవాలి.

ఉప్పుతో సమస్య: అధిక రక్తపోటు లేదా మూత్రపిండాల సమస్యలు ఉన్నవారు పెరుగులో ఉప్పు కలపకుండా తినాలి.

తీపి పెరుగు మంచిదా? చాలామంది పెరుగులో చక్కెర, బ్రౌన్ షుగర్ లేదా బెల్లం కలుపుకొని తినడానికి ఇష్టపడతారు.

## ఢిల్లీ టెస్ట్‌లో విండీస్‌కు చుక్కలు చూపించిన టీమిండియా

ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో వెస్టిండీస్‌తో జరుగుతున్న రెండో టెస్టు మ్యాచ్‌లో భారత జట్టు బ్యాటింగ్ ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న టీమిండియా, మొదటి రోజు ఆట ముగిసే సమయానికి కేవలం 2 వికెట్లు కోల్పోయి 318 పరుగులు చేసింది. ముఖ్యంగా యువ సంచలనం యశస్వి జైస్వాల్ విధ్వంసం సృష్టించాడు. సెంచరీతో పాటు 150 పరుగుల మార్కును కూడా దాటిన జైస్వాల్, డబుల్ సెంచరీకి చేరువలో ఉన్నాడు.ఢిల్లీలో వెస్టిండీస్‌తో జరుగుతున్న రెండో టెస్టు మ్యాచ్ మొదటి రోజు ఆట ముగిసే సమయానికి భారత్ జట్టు పటిష్టమైన స్థితిలో ఉంది. టీమిండియా 2 వికెట్ల నష్టానికి 318 పరుగులు చేసింది. ఈ రోజు ఆటలో మెయిన్ హీరో యశస్వి జైస్వాల్ అనే చెప్పాలి. స్టంప్స్ సమయానికి జైస్వాల్ 173 పరుగులతో క్రీజులో ఉన్నాడు. ఇది అతని టెస్ట్ కెరీర్‌లో ఐదోసారి 150 పరుగుల మార్కును దాటడం విశేషం. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ 20 పరుగులతో జైస్వాల్‌కు తోడుగా ఉన్నాడు.

అహ్మదాబాద్ టెస్టులో సెంచరీ సాధించిన కేఎల్ రాహుల్ ఈసారి కేవలం 38 పరుగులు చేసి అవుటయ్యాడు. రాహుల్ అవుటైన తర్వాత క్రీజులోకి వచ్చిన యువ బ్యాటర్ సాయి సుదర్శన్, జైస్వాల్‌తో కలిసి వెస్టిండీస్ బౌలర్లను బాగా అలసిపోయేలా చేశాడు. ఈ ఇద్దరి మధ్య రెండో వికెట్‌కు ఏకంగా 193 పరుగుల భారీ భాగస్వామ్యం



నమోదైంది. సుదర్శన్ తన టెస్ట్ కెరీర్‌లో అత్యధిక వ్యక్తిగత స్కోరుగా 87 పరుగులు చేసి, సెంచరీకి కొద్ది దూరంలో అవుటయ్యాడు. భారత్ జట్టు 251 పరుగుల వద్ద సుదర్శన్ రూపంలో రెండో వికెట్‌ను కోల్పోయింది. సుదర్శన్‌ను లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్ జోమెల్ వారికన్ క్లీన్ బౌలింగ్‌తో బోల్తా కొట్టించాడు.యశస్వి జైస్వాల్ తన టెస్ట్ కెరీర్‌లో ఇది ఐదోసారి 150 పరుగుల మార్కు దాటడం ద్వారా అద్భుతమైన ఫామ్‌ను కొనసాగిస్తున్నాడు. రెండో రోజు గనుక అతను డబుల్ సెంచరీ (200 పరుగులు) సాధిస్తే, అది అతని కెరీర్‌లో మూడో డబుల్ సెంచరీ అవుతుంది. అంతేకాకుండా, ఏదైనా ఒక టెస్టు మ్యాచ్‌లో మొదటి రోజునే 150 పరుగుల మార్కును అందుకోవడం జైస్వాల్‌కి ఇది రెండోసారి. దీనికి ముందు అతను 2024లో ఇంగ్లాండ్‌పై విశాఖపట్నం టెస్టులో మొదటి రోజు 179 పరుగులు సాధించాడు. వెస్టిండీస్ బౌలర్లు ఈ రోజు మొత్తం జోమెల్ వారికన్ తీసిన రెండు వికెట్లకే పరిమితమై, మిగతా సమయంలో భారత బ్యాటర్లను అడ్డుకోలేకపోయారు.

మొదటి రోజు ఆటలో మూడు సెషన్లలో టీమిండియా ప్రదర్శన విషయానికి వస్తే.. మొదటి సెషన్లో కేఎల్ రాహుల్ రూపంలో ఒక వికెట్ కోల్పోయి 94 పరుగులు సాధించింది. రెండవ సెషన్లో భారత జట్టు ఎలాంటి వికెట్ కోల్పోకుండా మొత్తం 126 పరుగులు చేసింది. మూడవ సెషన్‌లో 98 పరుగులు వచ్చాయి. అయితే, సాయి సుదర్శన్ వికెట్‌ను భారత్ కోల్పోయింది. జైస్వాల్, గిల్ జోడి 67 పరుగుల భాగస్వామ్యంతో రోజును ముగించింది.



## భారత్ కు ట్రోఫీ ఇచ్చే ప్రసక్తే లేదు..

భారత జట్టు పాకిస్తాన్‌ను ఓడించి ఆసియా కప్ గెలిచినప్పటికీ వారికి ట్రోఫీ మాత్రం దక్కలేదు. దీనికి కారణం ఆసియా క్రికెట్ కౌన్సిల్, పీసీబీ అధ్యక్షుడు మోహ్సిన్ నక్వీ. ట్రోఫీని నక్వీ తనతో పాటు తీసుకెళ్లడం, దాన్ని ఇప్పుడు దుబాయ్‌లోని ఏసీసీ ఆఫీసులో బంధించడం తీవ్ర వివాదానికి దారితీసింది. నక్వీ చేసిన ఈ చర్య క్రికెట్ ప్రపంచాన్ని ఆశ్చర్యానికి గురి చేస్తోంది.తాజా సమాచారం ప్రకారం.. ఆసియా కప్ ట్రోఫీని దుబాయ్‌లోని ఏసీసీ హెడ్ ఆఫీస్‌లో లాక్ చేశారు. అంతేకాకుండా, మోహ్సిన్ నక్వీ ఈ ట్రోఫీని తన అనుమతి లేకుండా అక్కడి నుంచి తీయకూడదని, అలాగే భారత్‌కు అప్పగించకూడదని నిర్దేశాలు జారీ చేసినట్లు తెలుస్తోంది.

భారత జట్టు ఆసియా కప్ గెలిచిన తర్వాత నక్వీ చేతుల మీదుగా ట్రోఫీ తీసుకోవడానికి నిరాకరించింది. ఆ తర్వాత నక్వీ ట్రోఫీని తనతో పాటు తీసుకెళ్లిపోయారు. అప్పటి నుండి ట్రోఫీ ఏసీసీ ఆఫీస్‌లోనే ఉంది. నక్వీ పాకిస్తాన్ క్రికెట్ బోర్డు అధ్యక్షుడిగానే కాకుండా, ఆ దేశానికి హోం మంత్రిగా కూడా ఉన్నారు. పహల్గామ్ ఉగ్రవాద దాడి తర్వాత భారత్, పాకిస్తాన్‌ల మధ్య ఉన్న ఉద్రిక్త వాతావరణమే ఈ సంఘటనలన్నిటికీ కారణమని భావిస్తున్నారు. ఆసియా కప్ సమయంలో కూడా భారత ఆటగాళ్లు పాకిస్తాన్ ఆటగాళ్లతో షేక్ హ్యాండ్ చేయడానికి నిరాకరించడం ఈ ఉద్రిక్తతను స్పష్టం చేసింది. నక్వీ ఈ వివాదాస్పద నిర్ణయాన్ని తీసుకున్న తర్వాత, ట్రోఫీని కేవలం తానే భారత జట్టుకు లేదా బీసీసీఐకి అప్పగిస్తానని, మరెవరూ ఇవ్వడానికి వీలు లేదని ఆయన సన్నిహితులు చెబుతున్నారు.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..